RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 14-03-2026 శనివారం | సంపుటి : 12 | సంచిక : 378 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on



## ఐదు లక్షల ప్రమాద భీమా అందజేసిన ఎమ్మెల్యే

**కావలి, మార్చి 13, వుదయం ప్రతినిధి:**
కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పెపాల దర్గాబాబు విద్యుత్ షాక్ కు గురై ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంత్రి నారా లోకేష్ పంపిన 5 లక్షల రూపాయల సహాయంను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం దర్గాబాబు భార్య హైమావతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నాయుడు రామ్ ప్రసాద్, ప్రసన్న కుమార్, జలరావు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు పనుల్లో భూ సమస్య ఉంది

**అమరావతి,వుదయం:**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న అత్యాధునిక స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించిన ఆయన, రాజధాని కనెక్టివిటీపై కీలక ప్రకటనలు చేశారు.సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారికి అనుసంధానించే క్రమంలో ఇంకా 4.5 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని సేకరించేందుకు ప్రభుత్వానికి చట్టపరంగా



అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మరో నెల రోజుల పాటు వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నాటికి రైతులు స్వచ్ఛందంగా భూసమీకరణకు ముందుకు రాకుంటే, ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధి దృష్ట్యా రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


## మహిళా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆలోచనలు



**ద్వాక్రాసంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదే**
**100 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందచేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్, గద్దె అనురాధ, తానా ట్రెజరర్ కె.రాజా**

**విజయవాడ మార్చి 13**
**వుదయం న్యూస్ బ్యూరో :-**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆలోచనలు అన్ని మహిళా సంక్షేమంపైనే ఉన్నాయని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎస్ఏసీ కళ్యాణ మండపంలో తానా ట్రెజరర్ కసుకుర్తి రాజా ఆర్థిక సహాయంతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ హాజరై మహిళలకు కుట్టు మిషన్లను అందచేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తాము గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రతిపక్షపార్టీ మాదిరిగానే నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్ట సుఖాలను కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు తెల్సుకుంటూనే ఉన్నామన్నారు. పార్టీ నాయకులు ఎల్లప్పుడు ప్రజల మధ్యనే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం చెబుతుంటారన్నారు. గతంలో రాజా ఆధ్వర్యంలో వ్యవసాయ కిట్‌లను కూడా పంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపునకు రాజా స్పందించి తాను సంపాదించిన దాంట్లో నుంచి పేదలకు ఉపయోకరంగా ఉండే కుట్టుమిషన్లు అందచేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో నియోజకవర్గంలోని పేద మహిళలకు ఎన్నో కుట్టుమిషన్లను అందచేశారని చెప్పారు. మహిళా సంక్షేమం కోసమే నారా చంద్రబాబునాయుడు నిత్యం ఆలోచనలు చేస్తుంటారన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్వయం అనే ప్రత్యేక పోర్టల్‌ను మహిళల కోసం ప్రభుత్వం రూపొందించిందని, మహిళలు ఈ పోర్టల్‌ను ఉపయోగించుకుని వారు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని చెప్పారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకుని అమెరికాలో స్థిరపడిన వారు ఇక్కడ ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో చాలా మందికి ఆక్సిజన్ సిలెండర్లను సైతం రాజా ఆధ్వర్యంలో అందచేశారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ కుట్టుమిషన్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో అనేక విధ్వంసాలు జరిగాయన్నారు. జగన్ పాలనలో సరఫరా చేసిన కల్తీ మద్యం వల్ల లక్షలాది మంది మరణించారన్నారు. ఆ కల్తీ మద్యం వల్ల నేటికి చాలా మంది అనారోగ్యానికి గురయ్యారని చెప్పారు. జగన్ ఐద సంవత్సరాల పాలనలో యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారన్నారు. జగన్ చేసిన విధ్వంసం నుంచి బయటపడానికి రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పీ-4 కార్యక్రమం ద్వారా పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజల కష్టాలు, సుఖాల్లో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజా సమస్యలను తెల్సుకుని పరిష్కరిస్తున్నామన్నారు. పురుషులకు తోడుగా ఇంట్లోనే ఉంటూ మహిళలు ఆదాయం పొందాలంటే కుట్టుమిషన్ ఒక్కటే మార్గమేనని అన్నారు. ద్వాక్రా అనే పదం పలికే ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరు



తలచుకోవాలని చెప్పారు. ఆయన ఏర్పాటు చేసిన ద్వాక్రా సంఘాలే ఇప్పుడు బ్యాంకులను నడిపిస్తున్నాయన్నారు. నారా చంద్రబాబునాయుడు మహిళలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ద్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 2014-19 సంవత్సరాల టీడీపీ హాయంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో మహిళలకు టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టుమిషన్లు కూడా అందచేశామని, ఇప్పుడు ఆ శిక్షణా కేంద్రాలను ప్రారంభించేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ రాజా ప్రస్తుతం అమెరికాలో ఉద్యోగం చేస్తూ తాను పుట్టిన స్థలంలోని ప్రజలకు ఉపయోగపడే పనులను చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మహిళలకు సహాయం చేస్తే ఆ కుటుంబం మొత్తానికి సహాయం చేసినట్లేనని చెప్పారు. తల్లి ఎల్లప్పుడు బాధ్యతగా ఉంటూ, కుటుంబాన్ని పోషిస్తోందన్నారు. ఇప్పుడు రాజా ఆధ్వర్యంలో వంద కుట్టుమిషన్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. లక్షల రూపాయాల్లో బ్యాంకుల నుంచి ద్వాక్రా సంఘాల సభ్యులు రుణాలు తీసుకుంటున్నారంటే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఘనతేనని అన్నారు. తానా ట్రెజరర్ కసుమర్తి రాజా మాట్లాడుతూ తెలుగు ప్రజల సేవే లక్ష్యంగా తానా పనిచేస్తుందన్నారు. ఇప్పుడు సహాయం పొందిన వారు మరోకరికి సహాయం చేయాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో రైతులకు ఉపయోగపడే యంత్ర పరికరాలను అందచేయడంతో పాటుగా వైద్య శిబిరాలను తానా ఆధ్వర్యంలో గతంలో నిర్వహించామన్నారు. తానా సభ్యులందరి సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దె క్రాంతికుమార్, చెన్నుపాటి గాంధీ, రత్నం రమేష్, ముమ్మనేని ప్రసాద్, దయాల శిరీషా గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, మైలుమూరి పీరుబాబు, సొంగా సంజయ్ వర్మ, నందిపాటి దేవానంద్, కొర్ర అప్పన్న, దాసరి గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**గూడూరు, వుదయం:**
ప్రజలు ఇచ్చిన సమస్యల అర్జీలను అధికారులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రభుత్వ స్థాయిలో చెబుతున్న అభివృద్ధి కొన్ని శాఖల్లో ఫీల్డ్ లెవల్లో జరగడంలేదని దీనివల్ల స్థానిక శాసన సభ్యులుగా నాకు చెడ్డ పేరు వస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు పలు గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు కొన్ని



సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో కొన్ని శాఖల్లో అధికారుల సక్రమంగా పనిచేయడం లేదని ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సమస్య పరిష్కారం కాని పక్షంలో వాళ్ళకి తెలియజేయాలని సూచించారు ప్రజా దర్బార్ కు నాయకులు రావడం కాదని గ్రామాల్లో ఉన్న ప్రజలను తీసుకువచ్చి వాళ్ళ సమస్యలను తెలియజేయాలని తెలిపారు కొన్ని శాఖల్లో వేగవంతంగా సమస్యలు పరిష్కరిస్తున్నారని ఇదేవిధంగా అన్ని శాఖల అధికారులు పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,ఎంపీడీవో మధుసూదన్ ,పలు శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## అన్ని బీసీ కులాలకు అసెంబ్లీ లో ప్రాతినిధ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం

- తొలి తెలుగు కవయిత్రి మొల్ల ఎందరికో స్ఫూర్తి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం
- శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- మొల్లమాంబకు ఘన నివాళులర్పించిన మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర






**విజయవాడ మార్చి 13**
**వుదయం న్యూస్ బ్యూరో :-**
బీసీ లలోన్ని అన్ని కులాలకు అసెంబ్లీ లో ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో పాటు,మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ... తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆమె తెలుగు కవయిత్రి కావడం తెలుగు జాతి అదృష్టమన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ రచయిత్రి మొల్లమాంబ అని అన్నారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి తొలిసారి రచించిన ఘనత కవయిత్రి మొల్లమాంబదేనన్నారు. మొల్ల తన రచనలలో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. నేటి తరం మహిళాలకు, కవయిత్రిలకు మొల్ల ఆదర్శనీయమన్నారు. మొల్ల రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మందరిపై ఉందన్నారు. బీసీలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం: బీసీలకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆదరణ 1, ఆదరణ 2 పథకాలను అమలు చేసి, కుమ్మరులకు పనిముట్లను సీఎం చంద్రబాబు అందజేశారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో అమలు చేయనున్న ఆదరణ 3.0 లో విద్యుత్ తో నడిచే ఆధునిక పనిముట్లు అందజేయనున్నామన్నారు. బీసీల్లో ఉన్న కులాలన్నింటికీ అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రాబోతోందని, బీసీ అభ్యర్థులకు మరోసారి ఉచితంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీకి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ తెలిపిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**మొల్ల స్ఫూర్తి ప్రధాత : ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**
వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి రచించిన మొల్లమాంబ అందరికీ స్ఫూర్తి అని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. ఆయా కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆలోచని అని అన్నారు. కేవలం కార్పొరేషన్లకు పాలక మండళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి నిధులు సైతం కేటాయిస్తున్నారన్నారు. నూతన బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ. 50 వేల కోట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను బీసీ సామాజిక వర్గీయులు వినియోగించుకుని, అభివృద్ధి పథంలో పయనించాలని మంత్రి ఆకాంక్షించారు. ముందుగా తుమ్మలపల్లి కళా క్షేత్రం ఆవరణలో ఉన్న మొల్ల విగ్రహానికి మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజల్వన తో మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు సవితను, కొల్లు రవీంద్రను కుమ్మరి/శాలివాహన వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గద్దె అనురాధ, పాలకమండలి డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, కుమ్మరిశాలివాహన సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకానికి నిధులు విడుదల

**ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి**

**గూడూరు, వుదయం:**
అన్నదాత సుఖీభవ ప్రధానమంత్రి కిసాన్ 3వ విడత విడుదల కార్యక్రమంలో భాగంగా షాది మంజిల్ నందు రైతులతో సమావేశం లో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే
**డాక్టర్ పాశిం సునీల్ కుమార్**
నియోజకవర్గం లో అన్నదాత సుఖీభవ ద్వారా 22 వేల 217 కుటుంభాలకు 12 కోట్ల 54 లక్షల 94 వేల రూపాయలు అందిస్తున్నాం అన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోటి అమలు చేస్తుంది.అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని చెప్పాము.మొదటి విడత లో భాగంగా 7000 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేసాం. రెండో విడత లో భాగంగా రాష్ట్ర ప్రభుతం 5000 వేలు, కేంద్ర ప్రభుత్వం 2000 వేలు రూపాయలు జమ చేసాం.ఈ రోజు 3వ విడత లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 4000 వేలు, కేంద్ర ప్రభుత్వం 2000 వేల రూపాయలు వేస్తుంది అన్నారు. గూడూరు మండలం లో 5188 మందికి గాను 2 కోట్ల 86 లక్షలు అందిస్తున్నాంచిల్లకూరు మండలం లో 4591 మందికి గాను 2 కోట్ల 62 లక్షలు అందిస్తున్నాంకోట మండలం లో 3745 మందికి గాను 2 కోట్ల 12 లక్షలు అందిస్తున్నాంవాకాడు మండలంలో 3795 మందికి గాను 2 కోట్ల 11 లక్షలు అందిస్తున్నాంచిట్టమూరు మండలం లో 4898 మందికి గాను 2 కోట్ల 84 లక్షలు అందిస్తున్నాం మొత్తం నియోజకవర్గం నందు 22217 కుటుంబాలకు గాను 12 కోట్ల 54 లక్షల 94 వేలు అందిస్తున్నాం అని అన్నారు. చెప్పున మాట ప్రకారం ఒక్కో పథకం అమలు చేస్తున్నాం అన్నారు.గత ప్రభుత్వం లాగ మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని అన్నారు. నియోజకవర్గంలో 38 లక్షల 25 వేల రూపాయల సబ్సిడీతో 226 వ్యవసాయ పనిముట్లను అందించాము.24 లక్షల 50 వేల రూపాయల సబ్సిడీతో 5 డ్రోన్ లను అందించాము.నియోజకవర్గంలో 61896 ఎకరాల సాగుకు 12404 టన్నుల యూరియాను అందించామని అన్నారు.దిత్వా తుఫాను కారణంగా నియోజకవర్గంలో దెబ్బతిన్న రైతులకు 80% సబ్సిడీతొ 4343 రైతులకు 3 టన్నుల వరి విత్తనాలను అందించామని అన్నారు.

## వంటగ్యాస్ కొరత

**మరోసారి స్పందించిన కేంద్రం**



ఇరాన్, అమెరికాఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశంలో వంట గ్యాస్ కొరత ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మున్ముందు ధర మరింత పెరుగుతుందనే ఆందోళనతో గృహ వినియోగదారులు గ్యాస్‌ను కొనుగోలు చేయడానికి బారులు తీరుతున్నారు. అసలు, గ్యాస్ దొరుకుతుందా, లేదా అనే భయాలు కూడా ప్రజల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పందించింది. వంటగ్యాస్ గురించి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది.అవసరం లేకపోయినా ఆందోళనల తో బుక్ చేయవద్దని సూచించింది. దేశంలో గృహ అవసరాలకు తగిన వంటగ్యాస్ అందుబాటులో ఉందని వెల్లడించింది. ఉత్పత్తిని పెంచాలని కంపెనీలను కూడా ఆదేశించినట్లు తెలిపింది. ఈ మేరకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతశర్మ మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత లేకుండా ఉండేందుకు ఎల్పీజీ ఉత్పత్తిని సుమారు 30 శాతం పెంచినట్లు తెలిపారు.చమురుశుద్ధి కర్మాగారాలలో తగినంత ముడిచమురు నిల్వలు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని అన్నారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని అన్నారు. దేశంలో, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని ఆందోళన అవసరం లేదని కేంద్రం రెండు రోజుల క్రితం కూడా ప్రకటించింది.

## నియోజకవర్గంలో రైతులకు రూ.57.591 కోట్లు లబ్ధి








- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- మూడవ విడత 30,316 మంది రైతులకు రూ.17.05కోట్లు లబ్ధి చెక్ ఆవిష్కరణ

**అవనిగడ్డ మార్చి13**
**(వుదయం ప్రతినిధి):**
అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా ఈ ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో రైతులకు రూ.57.591 కోట్లు లబ్ధి చేకూరినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం అవనిగడ్డ రెవిన్యూ హాలులో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడవ విడత సభ జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ రైతులతో కలిసి నియోజకవర్గంలో 30,316 మంది రైతులకు రూ.17.05కోట్లు లబ్ధి చెక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో 30,316మంది రైతులకు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రూ.42.45కోట్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.15.1412 కోట్లు కలిపి రూ.57.591కోట్లు లబ్ది చేకూరినట్లు వివరించారు. ధాన్యం సొమ్ము 24గంటల్లోపు ఇచ్చిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గంలో ఈ ఏడాది 21,990మంది రైతుల వద్ద నుంచి 1,01,157 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.240.95 కోట్లు సొమ్ము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం జల వనరుల శాఖలో కనీసం మైంటెనెన్సు కూడా చేయకపోవడంతో లాకుల గేట్లన్నీ చిల్లులు పడ్డాయన్నారు. దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడెక్టును వైసీపీ పాలకులు విస్మరించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో దాదాపు అన్నిలాకులకు నూతన గేట్లు ఏర్పాటు చేశామని, ఆక్విడెక్టు సమగ్ర అభివృద్ధి చేశామన్నారు. రైతులకు అన్ని రకాలుగా కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులు, నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు సభల లైవ్ తిలకించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, ఎంపీపీ తుంగల సుమతి, ఏడీఏ జేఎస్ జయప్రద, తహసీల్దార్లు ముప్పిరిశెట్టి హరనాథ్, సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, విజయప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, సౌజన్య కిరణ్మయి, ఎంపీడీఓ మరియాదేవి, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, డొక్కు నాగేశ్వరరావు, ఎంపీటీసీ బొప్పన భాను, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నాగిశెట్టి అయ్యప్ప, బీజేపీ ఉపాధి పథకం విభాగం జిల్లా అధ్యక్షులు జీవీ నగరాయలు, పీఏసీఎస్ చైర్మన్లు మాదివాడ రత్నారావు, యలవర్తి చిన్నా, కోసూరు నాగమల్లేశ్వరరావు, బీ.సీతారాం ప్రసాద్, ఏఓలు కే.మురళీ కృష్ణ, టీ.శుభ హారిక, డీ.అనూష, హెప్సిబా రాణి, సంజీవ్ కుమార్, శ్రీధర్, ఉద్యాన శాఖ అధికారి నల్లగట్ల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు భోగాది చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వేములపల్లి శ్రీహరి, నీటి సంఘాల అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, సొసైటీ పర్సన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## టి ఎన్ ఎస్ ఎఫ్ పదవికి నూతనంగా నియమితులైన కంకిపాడు విద్యార్థి

కృష్ణాజిల్లా ,మార్చి 13 (వుదయం ప్రతినిధి)

పెనమలూరు నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ ( టి ఎన్ ఎస్ ఎఫ్ ) ప్రెసిడెంట్‌గా కంకిపాడుకు చెందిన విద్యార్థి నాయకుడు తలారి హరిని పెనమలూరు నియోజక వర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ నియమించారు.

# జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ వ్యాధిని నివారించవచ్చు

నెల్లూరు మార్చి 13 (వుదయం ప్రతినిధి)

నేడు 'ప్రపంచ కిడ్నీ వ్యాధి నివారణ దినోత్సవం. సందర్భంగాడాక్టర్ పి.సురేంద్ర కుమార్,ప్రముఖ నెఫ్రాలజిస్ట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ వ్యాధిని నియంత్రించవచ్చని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పి. సురేంద్ర కుమార్ అన్నారు. గురువారం, పొగతోటలోని మాడరన్ కిడ్నీ కేర్ సెంటర్ సమావేశ మందిరము నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో వరల్డ్ కిడ్నీ డే (ప్రపంచ కిడ్నీ వ్యాధి నివారణ దినోత్సవ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడరన్ కిడ్నీ కేర్ సెంటర్ వ్యవస్థాపకులు,ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పి. సురేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చి నెల రెండవ గురువారం సరికొత్త నినాదంతో వరల్డ్ కిడ్నీ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ ఏడాది 2026 ప్రపంచ కిడ్నీ దినోత్సవం థీమ్ అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం, ప్రజల సంరక్షణ ఈ థీమ్ మూత్రపిండాల ఆరోగ్యానికి మధ్య ఉన్న ముఖ్యమైన సంబంధంపై మరియు పర్యావరణ స్థిరత్వం, వాతావరణం మార్పు, కాలుష్యం ప్రభావంపై దృష్టి పెడుతుందన్నారు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణాలు మధుమేహం, హైబీపీ, ఊబకాయం, స్మోకింగ్, ఆల్కహాల్, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా కిడ్నీ సమస్యతో బాధపడి ఉండడం ప్రధాన లక్షణంగా భావించవచ్చు అన్నారు. అవగాహన లోపంతో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలు ఎక్కువగా కిడ్నీ వ్యాధికి గురవుతున్నారని, ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ అయిన మీరు ప్రజలకు అవగాహన కల్పించి, కిడ్నీ వ్యాధికి గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు రక్తపోటు నియంత్రించుకుంటూ, షుగర్, బరువు, తగినంత నీరు, క్రమం తప్పకుండా పరీక్షలు, మందులు, ప్రతిరోజు వ్యాయామం, తక్కువ మోతాదులో ఉప్పు, కంటినిండా నిద్ర, ఒత్తిడి, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం, నొప్పులు నివారణకు మందులు అధికంగా వాడకుండా జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యలు నివారించవచ్చున్నారు. అనంతరం పి హెచ్ పి నాయకులు డాక్టర్ పి. సురేంద్ర కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, చిట్లూరి వీరయ్య, ఎం. శ్రీధర్ రావు, బి. శంకర్రావు, ఓ. మస్తానయ్య, జి. పెంచలయ్య, పి. లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కంకిపాడు మండలాన్ని అర్బన్‌గా పరిగణించి గ్యాస్ బుకింగ్ కష్టాలు తీర్చాలి




యలమంచిలి కిషోర్ బాబు

కంకిపాడు ,మార్చి 13 (వుదయం ప్రతినిధి)కొత్తగా వచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విధానం అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులుగా ఉంది. కంకిపాడు మండలం ఏపీ సి ఆర్ డి ఏ వారి పరిధిలోనే ఉండి, బిల్డింగు ప్లానులు మున్నగునవి ఏపీ సి ఆర్ డి ఏ అప్రూవల్ చేసే పరిస్థితి ఉంది. అలాగే, ఆదాయ పన్ను శాఖ వారు కూడా క్యాపిటల్ గెయిన్ టాక్స్ వగైరాలు అన్నీ కూడా కంకిపాడు మండలాన్ని అర్బన్ పరిధిగా పరిగణిస్తున్నారు. కావున, సామాన్య ప్రజల సౌకర్యార్థం పై విషయాలను పరిశీలించి, సత్వరమే కంకిపాడు మండలాన్ని అర్బన్‌గా పరిగణించాలని, ప్రజలందరికీ సదరు విషయం తెలిసేలా ప్రచారం నిర్వహించాలని కంకిపాడు మండల టీడీపీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు కోరారు.

## ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాయంలో ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన గద్దె అనురాధ

విజయవాడ మార్చి 13 (వుదయం ప్రతినిధి)

ప్రజా సమస్యలను స్వయంగా తెల్సుకునేందుకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్



కార్యాక్రమం శుక్రవారం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనరాధ, గద్దె క్రాంతి కుమార్ హాజరై ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెల్సుకునేందుకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సమస్యల గురించి అస్సలు పట్టించుకోలేదని చెప్పారు.

ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించే విధంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు.

## నీలగిరి గిరిజన కాలనీ(సంఘం)లో హోమియో మందులు పంపిణీ



గూడూరు,మార్చి 13 (వుదయం ప్రతినిధి)

కోట మండలం చెందోడు పంచాయతీ పరిధిలోని నీలగిరి సంఘం గిరిజన కాలనీలో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరంను ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని విద్యానగర్ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నీలం సురేందర్ రెడ్డి ప్రారంభించారు. నీలగిరి సంఘం గిరిజన కాలనీలోని అంగనవాడి కేంద్రం వద్ద 100 మంది గ్రామస్తులకు చిన్నారులకు చికెన్ ఫాక్స్ సోకకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా హోమియో మందులను ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీ వాసులందరూ పరిశుభ్రత పాటించాలని తద్వారా ఎలాంటి వ్యాధులు మనకు దరిచేరవని వారు గిరిజన కాలనీవాసులకు తెలిపారు. అనంతరం గిరిజన కాలనీలోని అందరికీ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ. కార్యదర్శి ఎం విజయలక్ష్మి శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నీలం సురేందర్ రెడ్డి, అంగనవాడి కార్యకర్త రాజేశ్వరి గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించని షోరూమ్ లు సీజ్






– మొండి బకాయిలపై కె.యం.సి ఉక్కుపాదం

కావలి, మార్చి 13, వుదయం ప్రతినిధి:

షోరూమ్ లకు పన్ను చెల్లించలేదని కావలి మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం పన్ను బకాయిలు చెల్లించని వాటిపై కావలి మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. పురపాలక సంఘ పరిధిలోని గాయత్రి నగర్ వద్ద ఉన్న జె.కె.టైర్స్ షోరూమ్ నకు సంబంధించి కావలి పురపాలక సంఘమునకు గత మూడు సంవత్సరముల నుండి ఇంటిపన్ను బాకీ పేరుకుపోయింది. పలుమార్లు ఇంటిపన్ను బకాయిను చెల్లించవలెనని తెలియజేసినా పన్ను చెల్లించక పోవడంతో పురపాలక సంఘ కమీషనరు శ్రావణ్ కుమార్ మరియు పురపాలక సంఘ రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటిపన్ను బాకీ ఉన్న భవనమునకు తాళాలు వేయుట జరిగినది. అదే విధముగా పురపాలక సంఘ పరిధిలో ఉన్నటువంటి ఇంటిపన్నులు బాకాయిదారులందరూ వారి ఇంటి పన్ను ను వెంటనే చెల్లించవలసినదిగా,

అలా చెల్లించని పక్షములో వారిపై కూడా పురపాలక సంఘము తరపున కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు.

## లుంబిని విద్యాలయం లో ఘనంగా సరస్వతీ పూజ వేడుకలు



ఆత్మకూరు రూరల్

చేజర్ల (వుదయం ప్రతినిధి)

మార్చ్ 13వ తేదీ చేజెర్ల మండలములోని లుంబిని విద్యాలయం నందు పాఠశాల కరెస్పాండెంట్ మరియు డైరెక్టర్ రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనం గా సరస్వతిదేవి పూజ వేడుకలు నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు 16 వ తేదీ నుండి ప్రారంభం కానున్న నేపధ్యం లో విద్యార్ధిని విద్యార్థులకు సరస్వతి అమ్మ వారి కరుణ, కటాక్షాలు కలగాలని సరస్వతీ దేవి పూజ కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తాము పరీక్షలు బాగా రాసేలా ఆశీర్వదించాలని సరస్వతి అమ్మ వారికి మొక్కు కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇట్లు, లుంబిని యాజమాన్యం.

## ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాలేపాటి రవీంద్రనాయుడు



కావలి(దగదర్తి), మార్చి 13, వుదయం ప్రతినిధి:

కావలి నియోజకవర్గం దగదర్తి మండలం, ప్యాడిసన్ పేట గ్రామంలో వెలసిఉన్న శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమాన్ సమేత శ్రీ కోదండ రామస్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు కోరిక మేరకు దగదర్తి మండలం సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటీ రవీంద్ర నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామివారాల జీవ్వజ ప్రతిష్ట హనుమంత, శిలాబింబత్రియ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు చేపట్టారు. ముఖ్య అతిథులుగా దగదర్తి మండల టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి రవీంద్ర నాయుడు, వేము సురేంద్రబాబు, సృజన మరియు పాడిసన్ పేట గ్రామస్తుల ఆహ్వానం



మేరకు హాజరు కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అంతా పెద్ద రాయుడిలా చూసుకునే రవీంద్ర నాయుడుని మేళతాళాలతో ఘనంగా, ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వార్ల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు కూడా ఉన్నారు.









# జాతీయం-అంతర్జాతీయం



## దేశాన్ని మేమే నడపాలని కోరుకుంటున్నారా?

**న్యూఢిల్లీ, మార్చి 13 (ఉదయం) :**



దేశమంతా మేమే నడపాలని కోరుకుంటున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం సుప్రీం కోర్టు ఒక పిటిషన్‌ను కొట్టివేసింది. రహదారులు, వంతెనలు, విద్యుత్ వైరింగ్‌లు సహా ప్రజా భద్రతను నిర్ధారించడానికి విస్తృతమైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ పిటిషన్ అన్ని రకాల ఉపశమనాలను కోరుతూ రూపొందించిన ఒక షాపింగ్ మాల్ వంటిదని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తి జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.

లేవనెత్తిన అంశాలు నిర్దిష్టంగా ఉంటే తప్ప, ఆదేశాలను జారీ చేయడం దాదాపు అసంభవమని ధర్మాసనం పేర్కొంది. ఈ రిట్ పిటిషన్‌ను విచారించడానికి మేము నిరాకరిస్తున్నాం. అయితే, తగిన విధంగా రూపొందించిన పిటిషన్ ద్వారా, సంబంధిత అధికార పరిధి గల హైకోర్టును ఆశ్రయించే వెసులుబాటును పిటిషనర్‌కు కల్పిస్తున్నాం, అని ధర్మాసనం పేర్కొంది.ఈ అంశపు గుణదోషాలపై తాము ఎటువంటి వ్యాఖ్యలు చేయడం లేదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మీరు అత్యంత విస్తృతమైన ఆదేశాలను కోరుతున్నారు, అని పిటిషనర్ తరపు న్యాయవాదితో ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

పిటిషన్‌లో కోరిన ఆదేశాల వల్ల ఆర్థికపరమైన పర్యవసానాలు ఉంటాయని, సంబంధిత రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ఆయా రాష్ట్రాల హైకోర్టులే అత్యంత సముచితమైనవని ధర్మాసనం పేర్కొంది.

రోడ్లు, వంతెనలు, విద్యుత్ వైరింగ్ వంటి ప్రజా మౌలిక సదుపాయాల నిర్వహణ, సాధారణ తనిఖీ, క్రమం తప్పకుండా ఆడిట్ చేయడంతో సహా ప్రజా భద్రతను నిర్ధారించడానికి కేంద్రం, ఇతరులకు అనేక రకాల ఆదేశాలను పిటిషన్ కోరింది. మెట్రోపాలిటన్, సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రజా వినియోగాలు, పౌర మౌలిక సదుపాయాల కాలానుగుణ భద్రత, నిర్వహణ ఆడిట్‌లను నిర్వహించడానికి సివిల్ ఇంజనీర్లు, మౌలిక సదుపాయాల నిపుణులు, ఫోరెన్సిక్ పరిశోధకులు, పౌర సమాజం, మానవ హక్కుల సంస్థల ప్రతినిధులతో కూడిన ఉన్నత స్థాయి స్వతంత్ర భద్రతా ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాలని కూడా ఇది కోరింది.

2020 నుండి మౌలిక సదుపాయాల సంబంధిత మరణాలకు సంబంధించిన అన్ని డేటాను సేకరించి, డిజిటలైజ్ చేసి ప్రచురించాలని, ప్రతి త్రైమాసికంలో జిల్లాల వారీగా నివేదికలను సుప్రీంకోర్టులో సమర్పించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కూడా పిటిషన్ కోరింది.

## నెలసరి సెలవు విధానం మహిళలకు ప్రతికూలం

**న్యూఢిల్లీ, మార్చి 13 (ఉదయం) :**

దేశవ్యాప్తంగా మహిళలకు నెలసరి సెలవు విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు తిరస్కరించింది. అటువంటి విధానాన్ని తప్పనిసరి చేయడం అన్నది మహిళల ఉపాధి అవకాశాలను దెబ్బ తీస్తుందని హెచ్చరించింది. అది మహిళలను మూసపద్ధతిలో చూసే విధానాన్ని బలోపేతం చేయవచ్చని ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అలాంటి చట్టాలు చేస్తే, కంపెనీలు మహిళలను తీసుకోవని అభిప్రాయపడింది. ఆ సెలవుకు సంబంధించిన నియమాలను రూపొందించేలా రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. అలాంటి చట్టం తాము పురుషుల కంటే తక్కువ అనే భయం ఉద్యోగాలు చేసే మహిళల్లో సృష్టించే అవకాశం ఉంది. రుతుక్రమం అంశంపై అవగాహన కల్పించడం వేరు..దానిని సంచలనం చేయడం వేరు. ఈ సెలవును తప్పనిసరి చేస్తూ చట్టాన్ని తీసుకువచ్చిన మరుక్షణం ఎవరూ వారిని నియమించుకోరు. సంస్థల యాజమాన్యాల మనస్తత్వం మీకు తెలియదు అంటూ పిటిషనర్‌ను ఉద్దేశించి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు.

ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఎంఆర్ షంషద్ తన వాదనలు వినిపించారు. 2013లో ప్రభుత్వం ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థినులకు నెలసరి సెలవును మంజూరుచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేటు కంపెనీలు కూడా అలాంటి వెలుసుబాటును కల్పించాయని కోర్టుకు వెల్లడించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, అవన్నీ స్వచ్ఛందంగా తీసుకున్న చర్యలన్నారు. ఆ సెలవును తప్పనిసరి చేస్తే మహిళల కెరీర్ ముగుస్తుందని మరోసారి ప్రస్తావించారు.

మహిళల కెరీర్‌ను దృష్టిలోపెట్టుకొని గతంలో ఈ అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఇందులో రెండు పార్శ్వాలు ఉన్నాయి. నెలసరి సెలవులు ఇస్తే ఉద్యోగాల్లో చేరేందుకు మరింత మంది మహిళలను ప్రోత్సహించినట్లవుతుంది. అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయవచ్చు. మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చు. అది మేం కోరుకోవట్లేదు. ఎందుకంటే మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చు" అని ధర్మాసనం వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## సిఇసి తొలిగింపుకు నోటీసు ఇచ్చిన ప్రతిపక్షం

**న్యూఢిల్లీ, మార్చి 13 (ఉదయం):**



స్పీకర్‌పై అవిశ్వాసం వీగిపోయిన తర్వాత తాజాగా ప్రతిపక్ష పార్టీలు ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలంటూ పార్లమెంటులో విపక్షాలు నోటీసు ప్రవేశపెట్టాయి. ఇండీ కూటమికి చెందిన నేతలు శుక్రవారం నాడు దీనిని ఉభయ సభల్లోనూ ప్రవేశపెట్టారు. దీనిపై 193 మంది ఎంపీలు సంతకాలు చేశారు. వీరిలో 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఈ తీర్మానానికి సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ ఇచ్చిన నోటీసు లోక్‌సభ సెక్రటేరియట్‌కు అందిందని, నోటీసు పరిశీలన ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇండీ కూటమికి దూరంగా ఉంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ సైతం తీర్మానం నోటీసుపై సంతకాలు చేసింది. పలువురు ఇండిపెండెంట్ ఎంపీలు కూడా ఇందులో ఉన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను తొలగించడానికి నోటీసు ఇవ్వడం భారత పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారి.

పార్లమెంటు వర్గాల ప్రకారం, నోటీసులో సిఇసిపై ఏడు అభియోగాలు నమోదు చేశారు. వాటిలో పనిలో పక్షపాత, వివక్షతతో కూడిన ప్రవర్తన నుంచి ఎన్నికల మోసం దర్యాప్తును ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, సామూహికంగా ఓట్ల తొలగింపు వరకు ఉన్నాయి. కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో పేర్కొన్నాయి. తమ ఆరోపణలకు బలంచేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలోనే సీఈసీని తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది సంతకాలు అవసరం. స్పీకర్ నోటీసును అంగీకరిస్తే ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది. ఆరోపణలు నిజమని తేలితే తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయసభల్లోనూ హాజరైన ఎంపీల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తే తీర్మానం నెగ్గుతుంది.

## టిఎంసి నేతలకు నో టైం అన్న రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, మార్చి 13 (ఉదయం) :**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలు భంగపడ్డారు. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి.

## మొజ్తాబా ఆరోగ్య పరిస్థితి ఏమిటి?

### యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**ఉదయం డెస్క్, మార్చి 13 :**



ఇరాన్ నూతన సుప్రీం నాయకుడు మొజ్తాబా ఖమేనీ సజీవంగానే ఉన్నప్పటికీ, తీవ్రంగా గాయపడి ఉంటాడని తన అభిప్రాయమని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల జరిగిన దాడులలో అతను తప్పించుకొని బయటపడి ఉంటాడని తాను భావిస్తున్నానని ఫాక్స్ న్యూస్ రేడియోతో గురువారం చెప్పారు.

అతని పరిస్థితి దారుణంగా ఉండి ఉంటుందని అనుకుంటున్నాను, కానీ ఏదో ఒక రూపంలో బతికే ఉన్నాడనుకుంటున్నానని యుఎస్ అధ్యక్షుడు అన్నారు.

**ఖమేనీ పరిస్థితిపై ఊహాగానాలు**

సంఘర్షణ ప్రారంభమైన తర్వాత మొజ్తాబా ఖమేనీ ప్రజల ముందుకు రాకపోవడంతో, ఆయన ఆరోగ్యం, దేశాన్ని నడిపించగల ఆయన సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

తండ్రి అలీ ఖమేనీ ఫిబ్రవరి 28న యుఎస్ ఇజ్రాయెల్ దాడులలో మరణించిన తర్వాత ఇరాన్ సుప్రీం నాయకుడిగా బాధ్యతలు స్వీకరించారు.

అదే దాడిలో 56 ఏళ్ల మతాధికారి తీవ్రంగా గాయపడి ఉంటాడని పలు వార్తలు చెబుతున్నాయి. సన్ పత్రిక ప్రకారం, దాడులలో ఒక కాలు కోల్పోయి, పొట్ట లేదా కాలేయానికి తీవ్రంగా దెబ్బ తగిలి కోమాలో ఉన్నాడని పేర్కొంది. అతడికి అత్యంత భద్రత మధ్య సీనా యూనివర్సిటీ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారని, తమ వర్గాలు పేర్కొన్నట్టు ఆ పత్రిక పేర్కొంది.

**నాయకుడు కోలుకుంటున్నాడన్న ఇరాన్**

మొజ్తాబా ఖమేనీ గాయపడిన మాట వాస్తవమే కానీ ఆయన సురక్షితంగా ఉన్నారని, కోలుకుంటున్నారని ఇరాన్ అధికారులు ఖరారు చేశారు. కాగా, దాడులలో ఖమేనీకి కాళ్లకు, చేతికీ కూడా దెబ్బలు తగిలాయని సైప్రస్‌కు ఇరాన్ రాయబారి అలీరెజా సలారియాన్ గార్డియన్ పత్రికకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో ఉన్నారని, బహిరంగంగా కనిపించడం లేదా ఉపన్యాసాలు ఇచ్చే పరిస్థితిలో లేడని అన్నారు.

**ప్రభుత్వ టీవీలో తొలి సందేశం ప్రసారం**

అధికారం చేపట్టిన తర్వాత ఖమేనీ తొలి సందేశంగా చెబుతున్న దానిని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ఇటీవలే ప్సారం చేసింది. అయితే, ఆ ప్రకటనను నాయకుడు కాకుండా న్యూస్ ప్రజెంటర్ చదివారు.

ఈ ఘర్షణలో మరణించిన వారికి ప్రతీకారం తీర్చుకుంటామని, ఈ ప్రాంతంలోని యుఎస్ సైనిక స్థావరాలపై చర్య తీసుకుంటామని ఈ సందేశంలో ఖమేనీ హెచ్చరించారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు తీవ్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో, నూతన సుప్రీం నాయకుడు ప్రజల కళ్ళకు కనిపించకపోవడం ఆయన ఆరోగ్యానికి సంబంధించిన ఊహాగానాలకు మరింత ఆజ్యం పోస్తూనే ఉంది.

## కూలిన అమెరికా సైనిక ఇంధన సరఫరా విమానం

### నలుగురు మృతి

**ఉదయం డెస్క్, మార్చి 13:**



అమెరికా వైమానిక దళానికి చెందిన ఇంధనం నింపే విమానం పశ్చిమ ఇరాక్‌లో కూలిపోవడంతో అందులో ఉన్న ఆరుగురు సిబ్బందిలో నలుగురు మరణించారు. శుక్రవారం అమెరికా సైనిక అధికారులు ఈ మరణాలను ధృవీకరించారు, మిగిలిన ఇద్దరు సిబ్బందిని గుర్తించి సహాయం చేయడానికి శోధన, సహాయ బృందాలు ఇంకా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న విమానం కెసి135 ట్యాంకర్ సాధారణంగా సుదీర్ఘ మిషన్ల సమయంలో ఇతర విమానాలకు ఇంధనం నింపడానికి యుఎస్ సైన్యం ఉపయోగించే విమానం.

**కొనసాగుతున్న దర్యాప్తు**

మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించే యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ ఈ సంఘటనను ధృవీకరించింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ప్రకటనలో, ప్రమాదానికి గల కారణాన్ని ఇంకా దర్యాప్తు చేస్తున్నామని కమాండ్ తెలిపింది. శత్రువు కాల్పుల ద్వారా లేదా స్నేహపూర్వక కాల్పుల ద్వారా విమానం కూలిపోయిందనడానికి ప్రస్తుతం ఎటువంటి ఆధారాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. మరణించిన సిబ్బంది సభ్యుల గుర్తింపులను వారి కుటుంబాలకు అధికారికంగా తెలియజేసే వరకు సైనిక అధికారులు ఈ వార్తను కనీసం 24 గంటలు దాచి ఉంచారు. బతికి ఉన్న ఇద్దరు సిబ్బందిని చేరుకోవడానికి బృందాలు ప్రయత్నిస్తుండగా, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

**సురక్షితంగా ల్యాండ్ అయిన మరో విమానం**

ట్యాంకర్ విమానం కూడా ఒక సంఘటనలో చిక్కుకుందని యునైటెడ్ స్టేట్స్ వైమానిక దళం తెలిపింది. మరొక విమానం కూడా ఇదే స్థితిలో చిక్కుకుంది. అందులో కెసి135 కూలిపోగా, రెండవ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. కెసి135 ఎగురుతూనే ఇతర విమానాలకు ఇంధనం నింపే విధంగా రూపొందించారు. ఇది సైనిక కార్యకలాపాల సమయంలో యుద్ధ విమానాలు, బాంబర్లు ఎక్కువసేపు గాలిలో ఉండటానికి వీలు కల్పిస్తుంది. ఈ పాత్ర కారణంగా, ట్యాంకర్ విమానాలను సుదూర మిషన్లకు కీలకమైనవిగా భావిస్తారు.

**బాధ్యత వహించిన ఇరాన్‌కు చెందిన గ్రూపులు**

ఈ ప్రమాదం గురించి వార్తలు వ్యాపించిన తర్వాత, విమానాన్ని కూల్చివేసింది ఇరాక్‌లోని ఒక మిలీషియా గ్రూప్ అని ఇరాన్ రాష్ట్ర మీడియా పేర్కొంది. ఆ గ్రూప్ ఇరాక్‌లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్ అని పేర్కొన్నారు, ఇది ఇరాన్ మద్దతుగల సాయుధ దళాల అగ్ర సంస్థ అని విశ్వసిస్తారు.

అయితే, వాషింగ్టన్ ఈ వాదనను తిరస్కరించింది. విమానం క్షిపణి లేదా ఇతర దాడికి గురైందనడానికి ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది.

**సంఘర్షణలో నాలుగవ విమానాన్ని కోల్పోయిన యుఎస్**

ఇరాన్‌తో జరుగుతున్న వివాదంలో కోల్పోయిన నాల్గవ అమెరికన్ సైనిక విమానం ఇది. ఈ నెల ప్రారంభంలో, మూడు ఎఫ్15ఇ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్‌లు ఒక ప్రమాదంలో ధ్వంసమైనట్లు సమాచారం. నివేదికల ప్రకారం, ఒక ఎఫ్/ఎ 18 హార్నెట్ పైలట్ ఒక శిక్షణ లేదా కార్యాచరణ కార్యక్రమంలో పొరపాటున క్షిపణులను ప్రయోగించి, కువైట్ మీదుగా మూడు జెట్‌లను కూల్చివేసాడు.

**యుఎస్ ఆపరేషన్లలో కీలక విమానం**


బోయింగ్ కెసి135 స్ట్రాటోట్యాంకర్ ఆరు దశాబ్దాలకు పైగా యుఎస్ సైనిక దళంలో భాగంగా ఉంది. 1950ల చివరలో, 1960ల ప్రారంభంలో బోయింగ్ నిర్మించిన ఈ విమానం గాలిలో ఇంధనం నింపే మిషన్లకు కీలకమైన సాధనంగా మిగిలిపోయింది. సాధారణంగా, కెసి135 ముగ్గురు సభ్యుల సిబ్బందితో పనిచేస్తుంది: పైలట్, కోపైలట్, విమాన ప్రయాణ సమయంలో ఇతర విమానాలకు కనెక్ట్ అయ్యి ఇంధనం నింపే పరికరాలను నియంత్రించే బూమ్ ఆపరేటర్.

**ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు**

మధ్యప్రాచ్యంలో అస్థిరత పెరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఫిబ్రవరి చివరలో టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు చేసినప్పుడు వివాదం తాజా దశ ప్రారంభమైంది. అప్పటి నుండి, పోరాటం ఈ ప్రాంతం అంతటా విస్తరించింది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలలో అమెరికన్ , ఇజ్రాయెల్ సైనిక స్థానాలతో పాటు ఇంధన మౌలిక సదుపాయాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది.

అదే సమయంలో, ఇరాన్ కీలకమైన హొర్ముజ్ జలసంధిని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంది. ఇది ప్రతిరోజూ దాదాపు 20 మిలియన్ బ్యారెళ్ల చమురు ప్రయాణించే ఇరుకైన జల మార్గం. ఈ అంతరాయం ఇంధన సరఫరాలు, చమురు ధరల గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలను రేకెత్తించింది. ప్రస్తుతానికి, విమాన ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తు, తప్పిపోయిన ఇద్దరు సిబ్బంది కోసం అన్వేషణ మాత్రమే తమ ప్రాధాన్యత అని అమెరికా అధికారులు చెబుతున్నారు.

## నోటరీ పోర్టల్‌కు డిజిటల్ రూపురేఖలు



**ఉదయం డెస్క్, మార్చి 13:**

నోటరీల చట్టం 1952కూ, నోటరీల నియమావళి 1956కూ సంబంధించిన పనులను దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్‌లో సేవల్ని అందించడానికి ఒక ప్రత్యేక వేదికగా నోటరీ పోర్టల్‌ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. నోటరీలకీ, ప్రభుత్వానికీ మధ్య వేర్వేరు సేవలు ఉదాహరణకు నోటరీలుగా నియామకం కోసం దరఖాస్తులను దాఖలు చేయడం, నోటరీలుగా నియామకం పూర్తి కావడానికి అర్హతను సరిచూడటం, డిజిటల్ మాధ్యమం ద్వారా సంతకం చేసిన ప్రాక్టీస్ ధ్రువపత్రాన్ని జారీ చేయడం, అభ్యాస ధ్రువపత్రం రెన్యువల్, ప్రాక్టీస్ ఏరియాలో మార్పు, వార్షిక రిటర్న్లు దాఖలు మొదలైన వాటి కోసం ఒక ఆన్‌లైన్ ఇంటర్‌ఫేస్‌ను అందుబాటులోకి తీసుకురావడం దీని ఉద్దేశం. సరళతరమైన, కాగితంతో పని ఉండని, పారదర్శక, సమర్థ వ్యవస్థను నోటరీ పోర్టల్ అందిస్తుంది. ప్రస్తుతం, కేవలం దస్తావేజులను సరిచూడటం, అర్హతను సరిచూడటం, కొత్తగా నియామకం పూర్తి అయిన నోటరీలకు డిజిటల్ రూపంలో సంతకాలు అయిన ప్రాక్టీస్ ధ్రువపత్రాన్ని జారీ చేయడానికి సంబంధించిన మాడ్యూల్ మాత్రమే పనిచేస్తోంది. నోటరీ పోర్టల్‌ను ప్రారంభించడాని కన్న ముందు, ప్రాక్టీస్ సర్టిఫికెట్‌ను నోటరీలకు కాగితాల రూపంలో జారీ చేసే వారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన కొత్తగా నియామకం జరిగిన నోటరీలకు 2026 మార్చి నెల 6వ తేదీ నాటి వరకూ 36,269 ప్రాక్టీస్ సర్టిఫికెట్లను సంతకాల ప్రక్రియను నోటరీ పోర్టల్‌ను ఉపయోగించి డిజిటల్ మాధ్యమంలో పూర్తి చేసి, జారీ చేశారు. ఈ సమాచారాన్ని కేంద్ర చట్ట, న్యాయ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈ రోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో అందించారు.

## ట్రాన్స్ జెండర్ల ఖచ్చితమైన నిర్వచనం కోసం లోక్ సభలో బిల్లు

**న్యూఢిల్లీ, మార్చి 13 (ఉదయం) :**

ట్రాన్స్ జెండర్ అనే పదానికి ఖచ్చితమైన నిర్వచనం ఇవ్వడానికి, అటువంటి వ్యక్తులపై కలిగించే హాని తీవ్రతను ప్రతిబింబించే శ్రేణి శిక్షలను అందించడానికి ఉద్దేశించిన బిల్లును శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఇది ఒక ట్రాన్స్‌జెండర్ వ్యక్తి అంటే, విభిన్న లైంగిక ధోరణులు, స్వీయ లైంగిక గుర్తింపులు కలిగిన వ్యక్తులు కాదు. వారిని ఎప్పటికీ అందులో చేర్చకూడదు అని కూడా నొక్కి చెబుతుంది.

ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సవరణ బిల్లును సామాజిక న్యాయ, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ప్రవేశపెట్టారు.

ప్రస్తుత చట్టం ప్రయోజనాలు అందవలసిన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సరైన, ఖచ్చితమైన గుర్తింపు, రక్షణ కోసం నిర్ధారిత నిర్వచనం ఇవ్వడం అత్యవసరం అని ఇది పేర్కొంది. ప్రస్తుత 2019 చట్టం కింద కల్పించిన రక్షణలు, ప్రయోజనాలు అత్యంత విస్తృతమైనవి. కనుక, ఏదైనా కృత్రిమంగా తెచ్చుకున్న లక్షణాల ఆధారంగా గానీ, వ్యక్తిగత ఎంపిక ఆధారంగా గానీ, లేదా ఒక వ్యక్తి స్వయం ప్రకటిత గుర్తింపు ఆధారంగా కానీ అటువంటి గుర్తింపును విస్తరింపచేయకుండా తగిన జాగ్రత్త వహించాలి.

ఈ బిల్లులో, అవసరమైతే నిపుణుల సలహా కోరే వెసులుబాటు కలిగిన ఒక అధికార సంస్థను నియమించడం గురించిన నిబంధనలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం లేదా కేంద్ర పాలిత ప్రాంత పరిపాలన ద్వారా నియమితమైన ప్రధాన వైద్య అధికారి లేదా ఉప ప్రధాన వైద్య అధికారి నేతృత్వంలోని వైద్య మండలిని, అధికార సంస్థగా ఒక కొత్త నిబంధన నిర్వచిస్తుంది. ట్రాన్స్ జెండర్ల రక్షణ చట్టం అమలులో ఉన్న క్రమంలో, కాలక్రమేణా ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల నిర్వచనపు పరిధికి సంబంధించి, కొన్ని సందేహాలు, ఇబ్బందులు తలెత్తాయని, భవిష్యత్తులోనూ తలెత్తే అవకాశం ఉందని ఆ బిల్లు పేర్కొంది.

> **కిన్నర్, హిజ్రా, అరవాణి, జోగ్తా వంటి సామాజిక-సాంస్కృతిక గుర్తింపులను కలిగిన వ్యక్తిని, లేదా నపుంసకుడిని, లేదా అంతర్లింగ వైవిధ్యాలు కలిగిన వ్యక్తిని, లేదా పుట్టుకతోనే స్త్రీ లేదా పురుషుల శారీరక వికాసంతో పోల్చినప్పుడు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లైంగిక లక్షణాలలో సహజసిద్ధమైన వైవిధ్యం కలిగిన వ్యక్తిని 'ట్రాన్స్ జెండర్'గా నిర్వచించడం జరుగుతుందని ఒక కొత్త ఉప-నిబంధన పేర్కొంటుంది.**

అలాగే, బలవంతంగా, ప్రలోభపెట్టడం, ఒత్తిడి చేయడం, మోసం చేయడం లేదా అనవసర ప్రభావం ద్వారా, సమ్మతితో లేదా లేకుండా, బలవంతంతో ఏ వ్యక్తి లేదా బిడ్డకి అయినా, మ్యుటిలేషన్, ఎమాస్క్యులేషన్, కాస్ట్రేషన్, అంగచ్ఛేదం లేదా ఏదైనా శస్త్రచికిత్స, రసాయన లేదా హార్మోన్ల ప్రక్రియ లేదా ఇతరత్రా ద్వారా లింగమార్పిడి చేసినప్పుడు ఈ నిర్వచనంలో చేర్చబడతారు.

ప్రస్తుత చట్టం ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై వివక్షను, దుర్వినియోగాన్ని నిషేధిస్తుందని, అయితే దాని శిక్షా నిబంధన సాధారణ తప్పులు, క్రిమినల్ నేరాలను మాత్రమే పరిష్కరిస్తుందని, గరిష్టంగా రెండు సంవత్సరాల జైలు శిక్షను నిర్దేశిస్తుందని పేర్కొంది. ఆచరణలో అసాధారణ తీవ్రత కలిగిన నేరాలను ఇది తగినంతగా పరిష్కరించదు. పెద్దలు, పిల్లలను అపహరించడం, వైకల్యం, ఎమాస్క్యులేషన్, విచ్ఛేదనం, హార్మోన్ చికిత్సలు లేదా ఇతర సారూప్య చికిత్సలు లేదా రసాయన మార్పుల ద్వారా వారికి తిరిగి మార్చలేని శారీరక హాని కలిగించడం, వారు లింగమార్పిడి గుర్తింపును బలవంతంగా తమపై రద్దుకోవడం వంటివి భారతీయ న్యాయ సంహిత, 2023, జువెనైల్ జస్టిస్ చట్టం, 2015లలో చెల్లాచెదురుగా ఉన్న నిబంధనల కింద కవర్ చేశారు.

కానీ ప్రస్తుతం ఉన్న ఏ నిబంధన కూడా అపహరణ, శాశ్వత శారీరక హాని, బలవంతపు గుర్తింపు అన్న ఈ కలయికను ఏకీకృత శిక్షా విధానంగా పరిగణించదు. హాని తీవ్రత, కోలుకోలేని గాయం, బాధిత పిల్లల ప్రత్యేక దుర్బలత్వాన్ని ప్రతిబింబించే గ్రేడెడ్ శిక్షలతో నిర్దిష్ట నేరాలను సృష్టించాలని బిల్లు ప్రతిపాదిస్తుంది. గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని పొంది, తద్వారా ట్రాన్స్‌జెండర్‌గా ప్రకటితమైన వ్యక్తికి తన జనన ధృవీకరణ పత్రంలోనూ, తన గుర్తింపుకు సంబంధించిన ఇతర అధికారిక పత్రాలన్నింటిలోనూ తన మొదటి పేరును మార్చుకునే హక్కు ఉంటుంది.







ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేయడం తప్పు. ఆత్మరక్షణ చర్య అన్నవాదన సమర్థనీయం కాదు. చర్చలు జరుగుతున్న సమయంలో, ఇరాన్ తన నుంచి కోరిన వాటన్నింటినీ స్పష్టంగా అంగీకరిస్తున్నట్లు కనిపిస్తున్న తరుణంలో, ఆత్మరక్షణ హక్కును వినియోగించుకోవడం సమర్థనీయం కాదు. అయితే, మరోవైపు యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనని, పొరుగుదేశాలపై దాడులు చేస్తూ, అమాయక పౌరులకు హాని కలిగిస్తున్నందుకు ఇరాన్ నింద భరించవలసిందే. ఈ దాడుల్లో ఇద్దరు లేదా ముగ్గురు భారతీయులు కూడా ప్రాణాలు కోల్పోయారు; వాస్తవానికి, వారికీ ఇరాన్‌కూ మధ్య ఎటువంటి యుద్ధమూ లేదు. ఒక ట్యాంకర్‌పై దాడి చేశారు. అది థాయ్ జెండా కలిగిన ట్యాంకర్. మన విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాలలోని తన సహచరులతో కూడా మాట్లాడుతున్నారు. భారతదేశం చురుకుగా ఉండాలని నేను భావిస్తున్నాను. మనం నిష్క్రియగా కూర్చోలేం.

**- శశి థరూర్, కాంగ్రెస్ ఎంపి**

## వే'మన'పద్యం

**తల్లిదండ్రులపయి దయలేని పుత్రుండు**
**పుట్టనేమివాడు గిట్టనేమి**
**యింటబుట్టి పెరిగి యిల్లాలి బంటురా**
**విశ్వదాభిరామ వినురవేమ.**



## సంపాదకీయం

# క్రిమిలేయర్‌లో సామాజికం !

వెనుకబడిన తరగతుల విద్యా ఉద్యోగారులకు సుప్రీం కోర్టు ఒక మంచి మేలు చేసింది.బిసి ల్లో క్రీమీ లేయర్ ను నిర్ధారించేటప్పుడు కేవలం తలిదండ్రుల ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే సరిపోదని, వారు ఎటువంటి ఉద్యోగాలు చేస్తున్నారు, వాటి హోదా ఏమిటి అనే విషయాన్ని కూడా ప్రాతిపదికగా తీసుకోవాలని న్యాయమూర్తులు పి ఎస్ నరసింహ, ఆర్ మహదేవన్ ల తో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం గురువారం నాడు ఇచ్చిన తీర్పు గణనీయమైనది.వాస్తవానికి విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ లు సమానత్వ సూత్రానికి విరుద్ధమైనవి. కాని తరతరాలుగా సంప్రదాయ, సనాతన భారతీయ సమాజం నిచ్చెనమెట్ల కులవ్యవస్థను కఠోరంగా అమలు చేసి మెజారిటీ ప్రజలను విద్యకు దూరం చేసినందున వారందరినీ ఉన్నతవర్గాలతో సమాన స్థాయికి తీసుకురావలసిన అవసరాన్ని రాజ్యాంగ కర్తలు గుర్తించారు.అంటే సానుకూల వివక్ష అవసరాన్ని దృష్టిలో పెట్టుకున్నారు. అందుకోసమే సామాజిక, విద్యావిషయక రిజర్వేషన్ లనేవి రూపుదిద్దుకున్నాయి.దీని ద్వారా దేశ సిరిసంపద లన్నిటినీ ఎస్ సి, బి సి లకు దోచిపెడుతున్నట్టు గగ్గోలుపెట్టి ఉన్నత వర్గాలు 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏకాయెకీ 10 శాతం ఆర్థిక రిజర్వేషన్ లను తమకోసం కేటాయింప జేసుకున్నారు. రాజ్యాంగ ం 340(1),15(4),16(4) అధికరణలు ప్రధానంగా సామాజిక, విద్యాపరమైన రెజర్వేషన్ ల కోసం అవతరించాయి.అయితే వీటి మౌలిక లక్ష్య ప్రయోజనాలు బి సి లకు పూర్తిగా అనుభవంలోకి రావడం లేదు. దేశ జనాభాలో అత్యధికంగా గల బి సి ల రిజర్వేషన్లు 27 శాతం వద్ద ఆగిపోవడం వారికి జరిగిన అన్యాయమనే చెప్పాలి. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీం కోర్టు విధించిన పరిధి వారికి గుదిబండ అయింది.నిజానికి 50 శాతం పరిధి రాజ్యాంగంలో లేదు. సుప్రీం కోర్టు మాత్రం దానిని .విధించింది.అలాంటిదే క్రీమీ లేయర్ కూడా.ఏటా ఎనిమిది లక్షల రూపాయలు ఆదాయం ఉన్న బి సి కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్లు వర్తింప జేయరాదని క్రీమీ లేయర్ లక్ష్మణరేఖ చెబుతున్నది. కేవలం ఆర్థిక రాబడి ఒక్కటే కాదు, క్రీమీ లేయర్ కిందికి వస్తారో లేదో నిర్ణయించడానికి ముందు వారి తలిదండ్రులు చేస్తున్న ఉద్యోగాల స్థాయిని సైతం దృష్టిలో ఉంచుకోవాలని ఇప్పుడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక స్థితిని గమనంలోకి తీసుకొనే వైపు ఒక గొప్ప అడుగు కాగలదు.ఈ తీర్పు వల్ల ప్రభుత్వ రంగ సంస్థల, ప్రైవేటు ఉద్యోగుల పిల్లలకు మేలు జరుగుతుందని అంటున్నారు.సామాజిక విద్యావిషయక వెనుకబాటు తనాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్న మలుపు సాధ్యం కావొచ్చు. అలాగే రిజర్వేషన్లకు హద్దు కూడా తొలగిపోవచ్చు.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష'కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసా లను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# అరువు తెచ్చుకున్న హోదా.. అప్పుల్లో మునిగిన జీవితం!

ఈ రోజుల్లో మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిశితంగా గమనిస్తే ఒక విచిత్రమైన, ఆందోళనకరమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. స్మార్ట్‌ఫోన్ తెరను తాకగానే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫేస్‌బుక్ పోస్టులు మనల్ని ఒక అద్భుత లోకంలోకి తీసుకెళ్తున్నాయి. అక్కడ ప్రతిరోజూ పండుగే, ప్రతి క్షణం ఒక వేడుకే. మెరిసే లగ్జరీ కార్లు, చేతికి లక్షల విలువైన గడియారాలు, విదేశీ తీరాలలో విహారయాత్రలు, ఖరీదైన డిజైనర్ దుస్తులు, మరియు ఐదు నక్షత్రాల హోటళ్లలో విలాసవంతమైన విందులు,ఇవన్నీ ఒక వరదలా మన కళ్లముందు ప్రవహిస్తున్నాయి. ఈ గ్లామర్ మెరుపులో చిక్కుకుని, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు తమ వాస్తవ జీవన ప్రమాణాలను మర్చిపోతున్నాయి. తాము లేని దానికోసం, తాము కా లేని దానికోసం నిరంతరం పరుగులు తీస్తున్నాయి. ఈ క్రమంలో వారు తమ ఆర్థిక భద్రతను, మానసిక ప్రశాంతతను, చివరికి కుటుంబ సామరస్యాన్ని కూడా పణంగా పెడుతున్నారు. సాంకేతికత పెరిగిన తర్వాత ప్రతి వ్యక్తి జేబులో ఒక ప్రపంచం దాగి ఉంది. ఆ స్మార్ట్‌ఫోన్ ద్వారా ప్రపంచంలోని ఏ మూలన జరిగే విలాసవంతమైన జీవితమైనా సెకన్లలో మన కళ్లముందుకు వస్తోంది. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్స్ అని పిలవబడే వ్యక్తులు తమ పర్ఫెక్ట్ జీవితాలను నిరంతరం ప్రదర్శిస్తుంటారు. ఐదు లక్షల రూపాయల హ్యాండ్‌బ్యాగ్ వాడటం, కోట్లాది రూపాయల విలువైన విల్లాలో నివసించడం అనేది చాలా సాధారణ విషయం అన్నట్లుగా వారు చిత్రీకరిస్తారు. కానీ, ఈ రంగుల తెర వెనుక ఉన్న నిష్ఠుర సత్యం వేరేలా ఉంది. చాలా మంది ఈ లగ్జరీ జీవితాన్ని కేవలం కెమెరా కోసమే నిర్మించుకుంటున్నారు. వారు అద్దెకు తీసుకున్న కార్లలో షికారు చేస్తూ, అద్దె దుస్తులు ధరించి, షూటింగ్ కోసం కేటాయించిన విల్లాల్లో ఫోటోలు దిగి అప్‌లోడ్ చేస్తుంటారు. ఈ మాయాజాలం తెలియని సామాన్య మధ్యతరగతి ప్రజలు, ఆ జీవితమే వాస్తవమని భ్రమపడుతున్నారు. వారందరూ అంత గొప్పగా ఎంజాయ్ చేస్తుంటే, మనం ఎందుకు వెనుకబడి ఉండాలి? అనే ఒక అభద్రతా భావం వారిని నిరంతరం వెంటాడుతోంది. దీనినే సామాజిక శాస్త్రవేత్తలు ఎఫ్ఓఎంఓ (ఫియర్ ఆఫ్ మిషన్ ఔట్) అని పిలుస్తున్నారు. సాధారణంగా మధ్య తరగతి అంటే నెలకు ముప్పై వేల నుంచి లక్ష రూపాయల లోపు ఆదాయం ఉండి, గౌరవప్రదమైన జీవితం గడపాలని ఆశించే వర్గం. వీరి జీవితం ఇప్పటికే అనేక సవాళ్లతో ముడిపడి ఉంటుంది. పెరిగిన ఇంటి అద్దెలు, పిల్లల భారీ స్కూల్ ఫీజులు, ఆరోగ్య బీమా ప్రీమియాలు, నెలవారీ కిరాణా ఖర్చులు, కరెంటు బిల్లులు,ఇవన్నీ సర్దుబాటు చేయడం ఒక సర్కస్ ఫీటు లాంటిది. ఇలాంటి స్థితిలో కూడా సోషల్ మీడియా గ్లామర్ వారిని తప్పుదోవ పట్టిస్తోంది. ఒక కొత్త మోడల్ ఐఫోన్ మార్కెట్లోకి వచ్చిందంటే, అది తమ బడ్జెట్‌కు మించినా సరే, సమాజంలో తమ హోదాను నిలబెట్టుకోవడానికి దానిని కొనాలని తాపత్రయపడతారు. ఆఫీసులో కొలీగ్ విదేశాలకు ట్రిప్ వెళ్తే, వీరు కూడా అప్పు చేసైనా సరే ఫ్లైట్ ఎక్కాలనుకుంటున్నారు. పొరుగువారు కొత్త కారు కొంటే, అది అవసరం ఉన్నా లేకున్నా వీరు కూడా గ్యారేజీలో కొత్త కారు నిలపాలని కలలు కంటారు. అభివృద్ధి చెందాలనే కోరిక మంచిదే, కానీ అది మన ఆర్థిక పునాదులను కదిలించేలా ఉండకూడదు. ఈ లగ్జరీ జీవనశైలిని అనుకరించడానికి నేడు మధ్యతరగతికి దొరుకుతున్న అతిపెద్ద ఆయుధం క్రెడిట్ కార్డ్ మరియు పర్సనల్ లోన్ . ఒక తాజా సర్వే ప్రకారం, భారతదేశంలోని మధ్యతరగతి కుటుంబాలలో సుమారు 60 శాతం మంది తీవ్రమైన క్రెడిట్ కార్డ్ రుణాల్లో చిక్కుకుని ఉన్నారు. వీరు నెలనెలా కేవలం మినిమం అమౌంట్ లేదా వడ్డీ మాత్రమే చెల్లిస్తూ, అసలును ఎప్పటికీ తీర్చలేని స్థితికి చేరుకుంటున్నారు. ఈజీ ఈఎంఐ అనే నినాదం వినడానికి చాలా హాయిగా ఉంటుంది. నెలకు ఐదు వేలే కదా అని ఒక వస్తువు, మరో పది వేలే కదా అని ఇంకో వస్తువు కొంటూ పోతే, నెలాఖరుకు జీతంలో 70 శాతం కేవలం ఈ ఈఎంఐ లకే సరిపోతోంది. మిగిలిన 30 శాతంతో సంసారాన్ని

> నిజమైన లగ్జరీ అంటే ఏమిటి? కోట్ల విలువైన కారులో కూర్చున్నా ట్రాఫిక్ జామ్ నుంచి తప్పించుకోలేం. ఐదు నక్షత్రాల హోటల్లో భోజనం రుచిగా ఉండవచ్చు, కానీ అది అమ్మ చేతి వంట ఇచ్చే తృప్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వలేదు. బ్రాండెడ్ బట్టలు మన శరీరాన్ని కప్పగలవు కానీ మన వ్యక్తిత్వాన్ని నిర్మించలేవు. నిజమైన ఆనందం అనేది వస్తువులలో లేదు, అది మన అనుబంధాల్లో, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ఉంది. ఈ అప్పుల ఊబి నుండి బయటపడటానికి మార్గాలు ఆర్థిక అక్షరాస్యత అవసరం మనకు ఎంత వస్తోంది, ఎంత పోతోంది అనే దానిపై స్పష్టమైన లెక్క ఉండాలి. ఒక వస్తువు కొనేముందు అది మనకు అవసరమా లేదా కేవలం కోరికా అని ప్రశ్నించుకోవాలి. డిజిటల్ డిటాక్స్,సోషల్ మీడియాలో గడిపే సమయాన్ని తగ్గించండి. అక్కడ కనిపించే ప్రతిదీ నిజం కాదని గ్రహించండి.




ఈడ్చడం అసాధ్యం అవుతోంది. ఫలితంగా అత్యవసర సమయాల్లో చేతిలో చిల్లిగవ్వ లేక, పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న డబ్బును కూడా వాడేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన రవి (పేరు మార్చబడింది) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కథే దీనికి నిదర్శనం. నెలకు డెబ్బై వేల రూపాయల జీతం వచ్చే రవి, తన స్నేహితుల ఒత్తిడితో మరియు సోషల్ మీడియా ప్రభావంతో ఒక ఖరీదైన ఎస్‌యూవీ కారును ఈఎంఐలో కొన్నాడు. దానికి తోడు క్రెడిట్ కార్డులతో ఖరీదైన గ్యాడ్జెట్లు కొన్నాడు. రెండేళ్లు గడిచేసరికి అతని అప్పులు పాతిక లక్షలకు చేరాయి. చివరకు వడ్డీలు కట్టలేక ఇంటిని అమ్మాల్సి వచ్చింది. ఈ ఆర్థిక సంక్షోభం అతని వైవాహిక జీవితాన్ని కూడా దెబ్బతీసింది. ఇదొక రవి కథ మాత్రమే కాదు, వేల కుటుంబాల విషాదం. ఆర్థిక ఒత్తిడి కేవలం జేబుకే పరిమితం కాదు, అది నేరుగా మెదడుపై ప్రభావం చూపుతుంది. నిద్రలేమి, తీవ్రమైన ఆందోళన, మరియు డిప్రెషన్ వంటి సమస్యలు మధ్య తరగతిలో విపరీతంగా పెరుగుతున్నాయి. రేపు బ్యాంకు వాయిదా ఎలా కట్టాలి? క్రెడిట్ కార్డ్ రికవరీ ఏజెంట్ల ఫోన్లు వస్తే ఏం చేయాలి? అనే భయం మనిషిని లోలోపల కాల్చేస్తుంది. ఈ ఒత్తిడి వల్ల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు పెరిగి, విడాకుల వరకు వెళ్తున్న కేసులు కూడా తక్కువేమీ లేవు. బెంగళూరుకు చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ వర్ధన్ అభిప్రాయం ప్రకారం, గత ఐదేళ్లలో ఆర్థిక కారణాల వల్ల మానసిక సమస్యలతో వచ్చే యువతీయువకుల సంఖ్య 45 శాతం పెరిగింది. సోషల్ మీడియాలో ఇతరుల కృత్రిమ ఆనందాన్ని చూసి, తాము ఏదో కోల్పోతున్నామనే భావన వారిని కుంగదీస్తోంది. తల్లిదండ్రుల ఈ ప్రదర్శన బుద్ధి పిల్లల మీద కూడా విష ప్రభావాన్ని చూపుతోంది. స్కూళ్లలో ఇతర పిల్లలు తెచ్చుకునే బ్రాండెడ్ బ్యాగులు, షూలు చూసి తమ పిల్లలు చిన్నబోకూడదని తల్లిదండ్రులు శక్తికి మించి ఖర్చు చేస్తున్నారు. పుట్టినరోజు వేడుకలు ఇప్పుడు ఆత్మీయత కంటే ఆడంబరాలకే వేదికలవుతున్నాయి. దీనివల్ల పిల్లల్లో శ్రమ విలువ తెలియకుండా పోతోంది. అడిగింది వెంటనే వచ్చేయాలి అనే ఒక మొండితనం వారిలో పెరుగుతోంది. ఇది రేపటి తరాన్ని మరింత బాధ్యతారాహిత్యంగా మార్చే ప్రమాదం ఉంది.
నిజమైన లగ్జరీ అంటే ఏమిటి? కోట్ల విలువైన కారులో కూర్చున్నా ట్రాఫిక్ జామ్ నుంచి తప్పించుకోలేం. ఐదు నక్షత్రాల హోటల్లో భోజనం రుచిగా ఉండవచ్చు, కానీ అది అమ్మ చేతి వంట ఇచ్చే తృప్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వలేదు. బ్రాండెడ్ బట్టలు మన శరీరాన్ని కప్పగలవు కానీ మన వ్యక్తిత్వాన్ని నిర్మించలేవు. నిజమైన ఆనందం అనేది వస్తువులలో లేదు, అది మన అనుబంధాల్లో, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ఉంది. ఈ అప్పుల ఊబి నుండి బయటపడటానికి మార్గాలు ఆర్థిక అక్షరాస్యత అవసరం మనకు ఎంత వస్తోంది, ఎంత పోతోంది అనే దానిపై స్పష్టమైన లెక్క ఉండాలి. ఒక వస్తువు కొనేముందు అది మనకు అవసరమా లేదా కేవలం కోరికా అని ప్రశ్నించుకోవాలి. డిజిటల్ డిటాక్స్,సోషల్ మీడియాలో గడిపే సమయాన్ని తగ్గించండి. అక్కడ కనిపించే ప్రతిదీ నిజం కాదని గ్రహించండి. ఇతరుల హైలైట్ రీల్ ను మీ బిహైండ్ ద సీన్స్ తో పోల్చుకోకండి. ఎమర్జెన్సీ ఫండ్,ఏదైనా ఆపద వస్తే కనీసం ఆరు నెలల పాటు కుటుంబం గడవడానికి సరిపడా డబ్బును ముందుగా పొదుపు చేయాలి. ఆ తర్వాతే విలాసాల గురించి ఆలోచించాలి. క్రెడిట్ కార్డ్ నియంత్రణ,క్రెడిట్ కార్డును ఒక వరంలా కాకుండా, అత్యవసర ఆయుధంగా మాత్రమే వాడండి. సాధ్యమైనంత వరకు డెబిట్ కార్డు లేదా నగదుతోనే లావాదేవీలు జరపండి. జీవితంలో విజయం సాధించడం అంటే ఖరీదైన వస్తువులను పోగుచేయడం కాదు. అప్పులు లేని జీవితం, ప్రశాంతమైన నిద్ర, కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం ఇవే అసలైన లగ్జరీ. మధ్యతరగతి కుటుంబాలు ఈ సత్యాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. పొరుగువారిని ఇంప్రెస్ చేయడానికి మన జీవితాలను బలివ్వడం మూర్ఖత్వం. మనం ఎంత సంపాదిస్తున్నాం అన్నది ముఖ్యం కాదు, ఉన్న దానితో ఎంత సంతృప్తిగా, భద్రంగా జీవిస్తున్నాం అన్నదే ముఖ్యం. గ్లామర్ అనేది ఒక రంగుల కల, కానీ ఆర్థిక భద్రత అనేది ఒక శాశ్వతమైన పునాది. ఆ పునాదిని నిర్మించుకోవడమే నేటి కాలంలో మనం చేయవలసిన అతిపెద్ద సాహసం. గుర్తుంచుకోండి, మెరిసేదంతా బంగారం కాదు, అలాగే సోషల్ మీడియాలో కనిపించేదంతా నిజమైన జీవితం కాదు.



డా.సూర్యదేవర రామకృష్ణ,
+91 9490754169

# ఇండియా : సమర సవాళ్లు

ప్రపంచం మళ్లీ ఒక అస్థిర దశలోకి జారుతోంది. ఒకప్పుడు దూర ప్రాంతాల్లో జరిగే యుద్ధాలు మన రోజువారీ జీవితాలను అంతగా ప్రభావితం చేయవని భావించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. గ్లోబలైజేషన్ యుగంలో ఒక ప్రాంతంలో చెలరేగిన ఘర్షణ కూడా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలను కుదిపేస్తోంది. ఇటీవలి కాలంలో జరిగిన రష్యా – ఉక్రెయిన్ వార్ మరియు మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ – హమాస్ వార్ వంటి సంఘటనలు ప్రపంచ శాంతి ఎంత సున్నితంగా మారిందో గుర్తు చేస్తున్నాయి. ఇలాంటి సంఘర్షణలు కేవలం యుద్ధభూముల్లోనే కాదు – ఇంధన ధరలు, ఆహార భద్రత, వాణిజ్యం, రాజకీయ సమీకరణాలు వంటి అనేక రంగాల్లో ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియా కూడా ఈ ప్రభావాల నుండి పూర్తిగా తప్పించుకోలేని స్థితిలో ఉంది.



**ఇంధన భద్రత – ఆర్థిక వ్యవస్థపై మొదటి దెబ్బ..**

భారత్ తన అవసరమైన చమురు లో భారీ భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధం చెలరేగితే చమురు సరఫరా మార్గాలు దెబ్బతింటాయి. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరుగుతాయి. దాని ప్రభావం దేశీయ ఆర్థిక వ్యవస్థపై వెంటనే కనిపిస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అంటే రవాణా ఖర్చులు పెరగడం. రవాణా ఖర్చులు పెరగడం అంటే దాదాపు అన్ని వస్తువుల ధరలు పెరగడం. ఈ విధంగా యుద్ధం మన ఇళ్లలోని కిచెన్ వరకు చేరుతుంది.

**ఆహార భద్రతకు కొత్త సవాళ్లు..**

ప్రపంచ ఆహార సరఫరా వ్యవస్థ కూడా యుద్ధాల వల్ల తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఉక్రెయిన్, రష్యా ప్రపంచానికి గోధుమలు, ఎరువులు అందించే ప్రధాన కేంద్రాలు. ఈ ప్రాంతాల్లో యుద్ధం జరిగితే గ్లోబల్ సరఫరా గొలుసు దెబ్బతింటుంది. ఎరువుల ధరలు పెరగడం, ధాన్యాల కొరత వంటి సమస్యలు రైతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న కోట్లాది భారతీయులకు ఇది పెద్ద సవాల్. రైతు ఖర్చులు పెరిగితే చివరికి వినియోగదారుడే ఎక్కువ ధర చెల్లించాల్సి వస్తుంది.

**వాణిజ్యం, ఉద్యోగాలపై ప్రభావ...**

ప్రపంచ యుద్ధ వాతావరణం పెట్టుబడులను కూడా భయపెడుతుంది. అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడంలో జాగ్రత్త పడతాయి. వాణిజ్య మార్గాలు అస్థిరంగా మారుతాయి.
భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది ద్వంద్వ పరిస్థితిని సృష్టిస్తుంది. ఒకవైపు ఎగుమతులు తగ్గే ప్రమాదం ఉంటుంది. మరోవైపు విదేశీ పెట్టుబడులు కూడా మందగించే అవకాశం ఉంటుంది. ఇది ఉద్యోగ అవకాశాలపై కూడా ప్రభావం చూపుతుంది.

**భద్రతా సమీకరణాలు - వ్యూహాత్మక నిర్ణయాల కాలం..**

ప్రపంచం అస్థిరంగా మారుతున్న కొద్దీ దేశాలు తమ భద్రతా వ్యూహాలను పునర్విమర్శిస్తున్నాయి. భారత్ కూడా ఇందుకు మినహాయింపు కాదు. ప్రాంతీయ భద్రతా సమీకరణాలు మారుతున్నాయి. సరిహద్దు భద్రత, రక్షణ ఖర్చులు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు అన్నీ మరింత ప్రాముఖ్యత పొందుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారత విదేశాంగ విధానం సమతుల్యతను కాపాడుతూ ముందుకు సాగాలి. ఒకవైపు ప్రపంచ శాంతిని ప్రోత్సహించాలి; మరోవైపు దేశ ప్రయోజనాలను రక్షించాలి.

**సంక్షోభంలో అవకాశాలు...**

ప్రపంచ సంక్షోభాలు ఎప్పుడూ సవాళ్లే కాదు – కొన్ని అవకాశాలను కూడా తీసుకొస్తాయి. గ్లోబల్ సరఫరా గొలుసులు పునర్వ్యవస్థీకరణ అవుతున్నాయి. అనేక కంపెనీలు కొత్త తయారీ కేంద్రాల కోసం చూస్తున్నాయి.ఇది భారతదేశానికి ఒక పెద్ద అవకాశం కావచ్చు. సరైన విధానాలు, మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలన ఉంటే భారత్ ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగగలదు. వ్యవసాయం, ఔషధాలు, ఐటీ వంటి రంగాల్లో కూడా భారత్ తన స్థానాన్ని మరింత బలపరచుకోగలదు. యుద్ధం ఎక్కడ జరిగినా దాని ప్రతిధ్వని ప్రపంచమంతా వినిపిస్తుంది. ఆధునిక ప్రపంచంలో శాంతి కేవలం ఒక విలువ మాత్రమే కాదు – అది ఆర్థిక అభివృద్ధికి, సామాజిక స్థిరత్వానికి అవసరమైన మౌలిక స్థంభం.భారత్ వంటి దేశాలకు ఈ కాలం ఒక పరీక్ష. ఒకవైపు ప్రపంచ అస్థిరతను ఎదుర్కోవాలి; మరోవైపు తన ఆర్థిక, వ్యూహాత్మక శక్తిని పెంచుకోవాలి. ప్రపంచం యుద్ధాల నీడలో నిలబడిన ఈ సమయంలో ఒక నిజం మరింత స్పష్టంగా కనిపిస్తోంది: శాంతి కోసం పోరాడటం కూడా ఒక గొప్ప రాజకీయ ధైర్యం.



– శ్యామ్ మోహన్
+91 9440595858

# వంటగదిలో యుద్ధ మేఘాలు

దేశంలో సామాన్యుడి పరిస్థితి ఇప్పుడు "పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు" తయారైంది. ఎప్పుడెప్పుడు తగ్గుతాయా అని ఎదురుచూస్తున్న వంట గ్యాస్ ధరలు, తగ్గక పోగా ఒక్కసారిగా భారీగా పెరగడం సగటు మనిషి నడ్డి విరుస్తోంది. గృహ వినియోగ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ. 115 పెరగడం అనేది కేవలం అంకెలు కావు.. అది ఒక పేదవాడి ఆకలి కేక, ఒక మధ్యతరగతి గృహిణి కన్నీటి వ్యథ.
ప్రశ్న ఏమిటంటే.. ఎక్కడో పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ కొట్టుకుంటే, మన వంటింట్లో మంట ఎందుకు పుడుతోంది..? భారత్ తన గ్యాస్ అవసరాల కోసం సగానికి పైగా ఇతర దేశాల మీద ఆధారపడుతోంది. అక్కడ యుద్ధ వాతావరణం ఉంటే, గ్యాస్ సరఫరా ఆగిపోతుందేమో అన్న భయంతో ప్రపంచ మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. దాంతో మన దేశంలోని చమురు సంస్థలు కూడా ధరలను పెంచేస్తాయి. కానీ, అంతర్జాతీయంగా ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనం సామాన్యుడికి అంత వేగంగా చేరకపోవడమే ఇక్కడ విషాదం. గ్యాస్ సిలిండర్ ధర పెరగడాన్న సామాన్య విషయంగా చూడకూడదు. ఒక సిలిండర్ ధర పెరిగితే అది కేవలం గ్యాస్‌తోనే ఆగదు. హోటళ్లలో టిఫిన్ ధరలు పెరుగుతాయి, భోజనం ఖరీదవుతుంది. బయట దొరికే ఆహార పదార్థాల ధరలు పెరుగుతాయి. రవాణా, సూక్ష్మ పరిశ్రమల ఖర్చులు కూడా పెరుగుతాయి. ఇది పరోక్షంగా సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతుంది. మరోవైపు జీతాలు పెరగడం లేదు కానీ, నెలనెలా ఖర్చులు మాత్రం కొండలా పెరుగుతున్నాయి. దీంతో సామాన్యుడు తన పిల్లల చదువుకో లేదా ఆరోగ్యం కోసమో దాచుకున్న డబ్బును వంట గ్యాస్ కోసం ఖర్చు చేయాల్సి వస్తోందనేది గమనించాల్సిన వాస్తవం.
మన దేశంలో ఒకవైపు ఆర్థిక వృద్ధి రేటుపై గణాంకాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సగటు మనిషి తన ఆదాయంలో ప్రధాన భాగాన్ని కేవలం ఇంధనం, నిత్యావసరాలకే వెచ్చించాల్సి రావడం గమనార్హం. ఈ లెక్కన తాజా ధరల పెరుగుదల కేవలం ఆర్థిక అంశమే కాదు, అది సామాజిక సంక్షోభానికి దారితీసే అంశంగా కూడా చూడాల్సిన అవసరం ఉంది.
ఇక ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' (పీఎంయూవై) కింద కోట్లాది మంది పేద మహిళలకు కనెక్షన్లు అందాయి. అయితే, ధర రూ. 900 దాటితే, ఆ కనెక్షన్లు కేవలం అలంకారప్రాయంగా మారే ప్రమాదం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మళ్లీ పొగచూరిన కట్టెల పొయ్యి వైపు మళ్లే పరిస్థితి పెరిగితే ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా వెనకడుగు వేయడమే అవుతుంది. సబ్సిడీలను కేవలం ఉజ్వల లబ్ధిదారులకే పరిమితం చేసినా, పెరిగిన ధరల నేపథ్యంలో వారు కూడా రీఫిల్లింగ్ భారాన్ని భరించలేకపోతున్నారు. ఉజ్వల లబ్ధిదారులకు ధరల్లో మార్పు లేదని చెబుతున్నప్పటికీ, గ్యాస్ రీఫిల్లింగ్ శాతం క్రమంగా తగ్గుతుండటం గమనార్హం. ప్రారంభంలో ఉచిత కనెక్షన్ ఇచ్చినా, పెరిగిన ధరల వల్ల రీఫిల్ చేయించుకోలేక మళ్లీ కట్టెల పొయ్యి వైపు మళ్లుతున్న గ్రామీణ మహిళల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.



భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో దాదాపు 55% దిగుమతులపైనే ఆధారపడుతోంది. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రవాణా నెమ్మదించడం వల్ల భవిష్యత్తులో స్టాక్ కొరత ఏర్పడవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో ధరలు ఇంకా పెరుగుతాయనే ఆశతో కొంతమంది డీలర్లు స్టాక్ హోర్డింగ్ (నిల్వ చేయడం) చేసే అవకాశం ఉంది. ఇది సామాన్య వినియోగదారుడికి సిలిండర్ బుక్ చేసినా సకాలంలో అందకుండా చేస్తోంది.
ఈ పరిస్థితులపై గ్యాస్ కొరతను అధిగమిస్తామని ప్రధానమంత్రి హామీ ఇస్తున్నప్పటికీ ఆచరణ ఎలా ఉంటుందో చూడాల్సిన అంశం. ప్రభుత్వ ప్రతిపక్షాల వాదనలు చూస్తే రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ఇప్పుడు పశ్చిమాసియా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ ధరలు పెరిగాయని, ఇది మన ప్రభుత్వం చేతుల్లో లేని అంశమని, చమురు సంస్థలు నష్టాల్లో ఉన్నాయని, దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడాలంటే ధరల సర్దుబాటు తప్పదనే వాదనలు ఉన్నాయి. ధరలు పెరిగినా 'ఉజ్వల' పథకం లబ్ధిదారులకు ప్రత్యేక సబ్సిడీ ద్వారా రక్షణ కల్పిస్తున్నామని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. అయితే ప్రతిపక్షాలు ఈ ధరల పెంపును 'నిరంకుశ నిర్ణయం'గా అభివర్ణిస్తూ అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు సామాన్యుడిపై భారం వేసే ప్రభుత్వం, ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నిస్తున్నాయి. గ్యాస్‌పై ఉన్న జీఎస్టీ ఇతర పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరలు వెయ్యి రూపాయలకు చేరువవుతుంటే 'ఉజ్వల' కనెక్షన్లు ఉండి ఏం లాభం..? పేదవాడు సిలిండర్ నింపుకోలేక మళ్లీ కట్టెల పొయ్యి వాడుతున్నాడని విమర్శిస్తున్నాయి. చమురు కంపెనీల లాభాల కోసం సామాన్యుడిని బలి చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ప్రతిపక్షం వాదనలో నిజం ఉందనేది అర్థం చేసుకోవాలి.
ఏదిఏమైనప్పటికీ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే రాజధర్మం. ఈ రాజధర్మాన్ని పాటించి పెరిగిన ధరల నుంచి ఉపశమనం కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నుల వాటాను తగ్గించాలి. కంపెనీలు ఇష్టానుసారంగా ధరలు పెంచకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కేవలం అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపకుండా, పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం లేదా పన్నులను హేతుబద్ధీకరించడం వంటి ధైర్యమైన నిర్ణయాలు తీసుకోవాలి. గ్యాస్ కొరత లేకుండా బఫర్ స్టాక్‌ను పెంచాలి. ఆకాశమే హద్దుగా పెరుగుతున్న ధరల మధ్య సామాన్యుడు ఊపిరి పీల్చుకోవడమే కష్టంగా మారుతున్న పరిస్థితుల్లో యుద్ధాలు ఎక్కడ జరిగినా, ఆర్థిక సంక్షోభాలు ఎక్కడున్నా.. వాటి ప్రభావం పేదవాడి పళ్లెం మీద పడకుండా చూడాల్సిన బాధ్యత పాలకులకుంది. పాలకుల నిర్ణయాలు వంటింట్లో మంటలను ఆర్పేలా ఉండాలి కానీ, సామాన్యుడి కడుపు కాల్చేలా ఉండకూడదు. గ్యాస్ మంటలు ఆరిపోవాలి.. పేదవాడి వంటింట్లో పొయ్యి వెలగాలి. అప్పుడే అది నిజమైన అభివృద్ధి అనిపించుకుంటుంది.

– రాజేందర్ దామెర (దారా),
సీనియర్ జర్నలిస్ట్
rajenderdamera@mail.com

# పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలి పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్

**నారాయణపేట, వుదయం**




పారిశుద్ధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనీ నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రజలకు సూచించారు. శుక్రవారం 18వ వార్డు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బంది, ప్రజలు పారిశుధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచు కోవా లని చెత్తను రోడ్డుపై వేయ కుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయ వద్దని అన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని చైర్ పర్సన్ కొండా శ్వేతను కోరారు.సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఆమె తెలిపారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**చేవెళ్ల, వుదయం**



మహిళల భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో చెవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో జేబీఆర్ విద్యాసంస్థల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల జేబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలజేబీ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు మహిళల భద్రత, వేధింపుల నివారణపై అవగాహన,కల్పించారు.జేబీఆర్ ఎద్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.జే. గాయత్రి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, వేధింపుల నివారణతో పాటు మహిళల రక్షణలో చట్ట అమలు సంస్థల పాత్రపై వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... షీ టీమ్స్ కార్యకలాపాలు, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, వేధింపులు ఎదురైనపుడు ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.తమ హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అవసరమైనప్పుడు హెల్ప్‌లైన్‌లు మరియు ఫిర్యాదు వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, అనుమానాస్పద లేదా అనుచిత ప్రవర్తన గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతా చర్యలపై అవగాహన పెరగడంతో పాటు అవసరమైన సమయంలో పోలీసులను సంప్రదించే ధైర్యం పెరిగిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన షీ టీమ్స్ అధికారులను అభినందించారు. కార్యక్రమం చెవెళ్ల డివిజన్ షీ టీమ్స్ అందించిన మార్గదర్శకత్వానికి కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమం ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత...

**రాయపర్తి, వుదయం**



రాయపర్తి మండలం 'మైలారం' గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి గారి అమ్మమ్మ గారు అయిన గుండాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్'నుఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఈదులకాంటి సంపత్ రెడ్డి, లేతకుల యకూబ్ రెడ్డి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో రేషన్ మాఫియా..?

## జిల్లా నుంచి సరిహద్దులు దాటిస్తున్న రేషన్ బియ్యం ముఠాలు



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లాలో రేషన్ బియ్యం మాఫియా సామ్రాజ్యం రోజు రోజుకు విస్తరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు మాఫియా సభ్యులు తక్కువ ధరకు కొనుగోలు చేసి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నట్టు సమాచారం. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి, అధిక ధరలకు విక్రయించడం ద్వారా వ్యాపారులు భారీ లాభాలు ఆర్జిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి డీలర్లే ప్రధాన సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.మరోవైపు పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీస్, టాస్క్‌ఫోర్స్ శాఖల కొందరు అధికారులకు ప్రతినెల మామూలు చెల్లిస్తూ మాఫియా వ్యాపారం నిరభ్యంతరంగా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పక్క రాష్ట్రాలకు అక్రమ రవాణా..?పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు డీలర్లు, మధ్యవర్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. పేదల నుంచి సేకరించిన బియ్యాన్ని గ్రామాల పరిసరాల్లోని షెడ్డులు, వ్యవసాయ క్షేత్రాల్లో నిల్వ చేసి, అనంతరం బొలేరో వాహనాల ద్వారా తరలిస్తున్నట్టు సమాచారం.గద్వాల జిల్లాలో సేకరించిన బియ్యాన్ని కర్ణాటక, రాష్ట్రానికి తరలిస్తున్నట్టు తెలిసింది. పేదల బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నా సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల అండదండలు ఉండటంతో మాఫియా నిర్భయంగా వ్యవహరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పెన్సిల్ల పంపిణీ

## అంగన్వాడి పిల్లలకు బాలామృతం పంపిణీ

## సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్

**ఖానాపురం, వుదయం:**



మండలంలోని కొత్తూరు గ్రామ హైస్కూల్లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ ప్యాడ్లను, పెన్నులను, పెన్సిలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి టీచర్ కు ఆయాకు అంగన్వాడి పిల్లల విషయాల్లో పలు సూచనలు చేసి పిల్లలకు బాలామృతం, యూనిఫామ్ సర్పంచ్ చేతుల మీదుగా పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ బృందము, కార్యదర్శి పులి స్రవంతి, ఉప సర్పంచ్ ఆరే సంపత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు ఆయాలు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పింగిళి లో ఫ్రూట్స్ గార్డెన్!

**కాజీపేట, వుదయం:**



పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ఈ రోజు కళాశాలలో 99 డే ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాల 60 వసంతలా సందర్భంగా 60 రకాల పండ్ల మొక్కలు నాటారు.మార్చ్, ఏప్రిల్ నెలలో పుట్టినరోజు జరుపుకుంటున్న కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి , అధ్యాపకులు బాలరాజు, డా.లక్ష్మీకాంతం, డా. సునీత,డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్,రమేష్ కుమార్ ఇచ్చిన 60 ఫ్రూట్స్ మొక్కలను ఆవరణలో నాటడం నిజంగా అభినందనయం.

# శత శాతం ఫలితాలు సాధించాలి

## ప్రధానోపాధ్యాయురాలు ఎం భారతి



**నారాయణపేట, వుదయం**

పదోతరగతి పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించా లని నారాయణపేట మండ లం జాజాపూర్ పాఠశాల ఎచ్ ఎం భారతీ అన్నా రు.శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి మాట్లాడుతూ విద్యా ర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవలెనని సూచించారు. పాఠశాలలో అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు అయి పాఠశాల కు గ్రామానికి మంచి పేరు తేవా లనికోరారు.జిల్లాస్థాయిలో మొదటి రెండు స్థానాల్లో ర్యాంకులు సాధించాలని పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందు వెళ్లాలని తెలియ జేశారు నిద్ర సమయానికి పోవాలని సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ భాను ప్రకాష్ మధుసూదన్ రావు లక్ష్మణ్ శ్రీదేవి ప్రతాప్ నరసిం హ నర్సింలు రఘురాం రెడ్డి శిరీష వెంకటేష్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ వితరణ చేసిన కౌన్సిలర్

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట పట్టణంలోని 7వ వార్డు అంగన్వాడీ కేంద్రానికి వేసవి ని దృష్టిలో ఉంచుకుని చిన్నారుల కోసం వార్డు కౌన్సిలర్ నాదేపల్లి భరత్ ఫ్యాన్ ను వితరణ చేశారు. ఆఫ్యాన్ ను బి ఆర్ ఎస్ మహిళా నాయకురారులు పళ్ళ వాసంతిక శుక్రవారం అంగన్వాడీ టీచర్ కు అందజేశారు.తన సూచన మేరకు ఫ్యాన్ వితరణ చేసిన కౌన్సిలర్ భరత్ కు వాసంతిక కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..

## సర్పంచ్ శారద హరికిషన్ నాయక్

**వెల్దండ, వుదయం**



మండల పరిధి లోని తిమ్మి నోనీ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణ రెడ్డి స హ కార ంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను మాజీ సర్పం చ్ రామచంద్రా రెడ్డి సర్పంచ్ శారద హరి కిషన్ నాయక్ లు ప్రారం భించారు.గ్రామ అభి వృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.విడ తల వారీగా గ్రామా న్ని అన్ని విధాల అభి వృద్ధి చేస్తామని మాజీ సర్పంచ్ రామ చంద్రారెడ్డి సర్పంచ్ శారద హరి కిషన్ నాయక్ లు అన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి అరుణ ఉప సర్పంచ్ శైలజ శేఖర్ వార్డు సభ్యులు కిషన్ రమేష్ రవీందర్ నాయకులు గోపాల్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి సాయి శ్రీ కి చేయూత

**మహబూబ్ నగర్, వుదయం**

వేడి నీటిలో పడి గాయాలైన చిన్నారి సాయి శ్రీ వయస్సు 38 నెలలు, బాలాజీతాండ, బాలనగర్ (మండలం) కి, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా కావాల్సిన సహాయం అందిస్తున్నామని, ఆకార్ ఆశ ఆసుపత్రి కూకట్పల్లిలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందని మిషన్ వాత్సల్య పథకం ఎస్ఓపి ప్రకారం తక్షణ ఉపశమనం క్రింద రూపాయలు.25000/-జిల్లా కలెక్టర్ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. చిన్నారి సాయి శ్రీ కి వైద్యం అందిస్తున్న ఆసుపత్రులలో మోరల్ సపోర్ట్ కోసం రోజు ఒక సూపర్వైజర్ ,సోషల్ వర్కర్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ సంఘటనకు బాధ్యులైన అంగన్వాడి టీచర్,అంగన్వాడీ హెల్పర్ పై చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి జరీనాబేగం ఒకప్రకటనలో తెలిపారు.

# జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవనం ప్రారంభం

**మహబూబ్ నగర్, వుదయం**



జడ్చర్ల పట్టణం బాదేపల్లి లో నూతనంగా నిర్మించిన జడ్చర్ల పురపాలక సంఘం కార్యాలయం భవనాన్ని శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడ్చర్ల పురపాలక సంఘం కౌన్సిలర్లు, ఛైర్పర్సన్, మున్సిపల్ అధికారులకు, జడ్చర్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బి. ఆర్.యస్ పాలనలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో నెట్టారని, ఆ అప్పులకు ప్రతి సంవత్సరం సుమారు 75,000 కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటునప్పటికీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా గత రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు ₹2 లక్షల వరకు రుణమాఫీ, సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు ₹500 ప్రోత్సాహకం, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఇవే కాకుండా ఇంకా అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉందని ఆయన అన్నారు.దానికి ప్రజల మద్దతు కావాలని అన్నారు. గత సర్పంచ ఎన్నికల్లో, అలాగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని మరొక్కసారి వారి విశ్వాసాన్ని మా పార్టీ మీద చూపారు. అదే ప్రోత్సాహంతో మా ప్రభుత్వం గ్రామాలలో పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అందేలా చేయడానికి 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు స మ న్వయ ంతో పనిచేసి అట్టడుగు పేద ప్రజలకు సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, పురపాలక సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణా రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.మున్సిపల్ ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ, మంత్రి జూపల్లి కృష్ణా రావు , ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తామని తెలిపారు.అనంతరం కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి, జడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కొనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్


**నారాయణపేట, వుదయం**



నారాయణపేట జిల్లాలో మార్చి14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పదోతరగతి పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వ హించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) యాక్ట్ – 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపు లుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# భారతినగర్‌లో అభివృద్ధి అంశాలపై కమిషనర్‌తో భేటీ

**రామచంద్రాపురం, వుదయం**



భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గురువారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి డివిజన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా బాంబే కాలనీ రైతు బజార్‌లో దుకాణాల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరినట్లు ఆమె తెలిపారు. అలాగే భారతినగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్బీ పనులను త్వరగా ప్రాసెస్ చేసి సంబంధిత శాఖకు పంపించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి వెల్లడించారు.

# డ్రై డే ఫ్రైడే పై అవగాహన

**మహబూబ్ నగర్, వుదయం**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ డివిజన్ లలో పరిశుభ్రత,డ్రై డే ఫ్రై డే అవగాహనకార్యక్రమాలు నిర్వహించారు. 22,44,45, 37,38,41 , 42 డివిజన్ లలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కమిషనర్ రామానుజుల రెడ్డి లు పర్యటించారు. రోడ్డు వెంబడి ఉన్న పొదల నుతొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేశారు డ్రై డే ఫ్రైడే లో భాగంగా నీటిని కుండీల్లో, ఖాళీ పత్రాలలో నిలువ ఉంచుకోవద్దని, అలా ఉంచుకోవడం వల్ల దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించడం జరుగుతుందని, అందువలన నీటిని ఎప్పటికప్పుడు పారబోసి ఫ్రెష్ వాటర్ ని పట్టుకోమని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. తర్వాత పట్టణంలోని మంచినీటి వాటర్ ట్యాంకులను క్లీన్ చేయించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కార్పొరేటర్స్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మోహన్ రెడ్డి, ఏఈ వసంత, శానిటరీ ఇన్స్పెక్టర్స్ లక్ష్మణ్, శ్రీనివాస్ జి, వజ్ర కుమార్ రెడ్డి, టి పి బి ఓ సాయి కృష్ణ, ఆశా వర్కర్స్, ఆఫీస్ సిబ్బంది, ఎన్ సి సి స్టూడెంట్స్, సీనియర్ సిటిజెన్, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలలో దుకాణాల ఏర్పాట్లకు వేలంపాట




**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

శ్రీరామనవమి ఉత్సవాలలో దుకాణాల ఏర్పాట్లకు టెండర్లు నిర్వహించినట్టు శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో బిల్లా శ్రీనివాస్, ఆలయ అర్చకులు నవీన్ కుమార్, శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, మహాదేవపూర్ గ్రామ పరిధిలోని మందగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో మార్చి 26 వతేదిన జరగబోతున్న శ్రీ రామనవమి ఉత్సవ వేడుకలలో దుకాణాల ఏర్పాట్లపై మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సిల్డ్ టెండర్ వేలం పాట కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ఈ వేలంపాట కొబ్బరికాయలు పూజా సామాగ్రి 49500,రూ/, లడ్డు పులిహోర 96000, రూ/, టెంట్ హౌస్ వంట పాత్రలో సప్లై 14600, రూ/,లైటింగ్ సౌండ్ సిస్టం 16,500 రూపాయలకు వేలంపాట జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కల్పనా పాల్గొన్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

# పార్టీ కార్యకర్త కుటుంబనికి అండగా!

## ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, వుదయం:**



మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో వార్డ్ నెంబర్ గద్దల యాకయ్య కుమారుడు గద్దల శోభన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పి టల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఈ రోజు వారిని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్ స్థానిక నాయకులు, తదితరులు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS సెక్షన్ విధింపు

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



**కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) :**
మార్చి 14 వ తేదీ నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని తెలిపారు పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా ఉండరాదని సూచించారు అదే విధంగా పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఏలాంటి సభలు సమావేశాలు ర్యాలీ లకు మైకులు డిజేలతో ఉరేగింపులు ధర్నాలు నిర్వహించరాదని తెలిపారు పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్ జిరాక్స్ షాపులు మూసి వేయాలని సూచించారు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## పట్టణ సమస్యలపై దృష్టి సారించాలి





**పెద్దపల్లి మార్చి 13 (వుదయం ప్రతినిధి)**
ఈరోజు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన బడ్జెట్ మరియు సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణ రావు గారు హాజరయ్యారు ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు మాట్లాడుతూ మున్సిపాలిటీకి సంబంధించిన ఆదాయం ఖర్చుల వివరాలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు,మౌలిక వసతుల,అభివృద్ధి తాగునీటి సరఫరా పారిశుధ్యం రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిలర్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ మా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత ఈ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే గారికి మున్సిపల్ కమిషనర్ గారికి వైస్ చైర్ పర్సన్ గారికి మరియు గౌరవ కౌన్సిలర్లకు స్వాగతం తెలుపుతూ మొదటి సమావేశం సందర్భంగా ఎజెండా లోని మొదటి అంశం 500 రూపాయలకు అంత్రక్రియలు మా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం సంతోషకరమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పట్టణంలో పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా రోడ్ల మనమత్తులు వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యంగా తీసుకొని అమలు చేస్తామని అన్నారు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మా మున్సిపల్ కౌన్సిల్ పనిచేస్తామని అన్నారు సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారు మాట్లాడుతూ 36 వార్డుల్లో మీపై నమ్మకంతో గెలిపించుకున్న మీ వార్డు ప్రజలకు పై నమ్మకంతో మీరందరూ పనిచేయాలని గెలుపొందిన కౌన్సిలర్లు ప్రతి ఒక్కరూ వార్డు సమస్యలపై దృష్టి సారించాలని వార్డులో ప్రజలకు మౌలిక వసతులతో పాటు త్రాగునీరు,పారిశుద్ధం పై దృష్టి పెట్టి వార్డు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ప్రతి కౌన్సిలర్ పై ఉందని వారికి అన్ని విధాల సహకరించి వారి మన్ననలు పొందాలని అన్నారు అలాగే రానున్న వేసవికాలం దృష్ట్యా పట్టణంలో త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా భూగర్భ జలాలు అడుగంటి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ గారికి సూచించారు నీటి కొరత ఏర్పడినట్లయితే యుద్ధ ప్రాతిపదికన బోర్లు వేయడం,నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అనంతరం నూతన కౌన్సిలర్ గా గెలుపొందిన వారందరినీ శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్,గౌరవ కౌన్సిలర్లు,మేనేజర్ లింగయ్య,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్,అకౌంటెంట్ నాగవేణి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురికి బడ్జెట్ ఆమోదం

**రూ. 22.50 కోట్లతో అంచనాలు..**

**అభివృద్ధిపై పాలకవర్గం ధీమా..**

**ధర్మపురి,మార్చి 13 (వుదయం ప్రతినిధి):**
ధర్మపురి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే ఏడాదికి గాను రూపొం దించిన అంచనా వ్యయాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిం ది. సమావేశంలో సీనియర్ అకౌం టెంట్ రాందాస్ బడ్జెట్ వివరాలను సభ్యుల ముందు ఉంచారు.మున్సిపాలిటీకి వచ్చే అంచనా ఆదాయ,వ్యయాలు రూ. 3 కోట్ల 3 లక్షలుగా పేర్కొన్నారు.వివిధ పథకాలు,అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లు రూ. 19 కోట్ల 47 లక్షలుగా అంచనా వేశారు. మొ త్తంగా రూ. 22 కోట్ల 50 లక్షల భారీ అంచనాతో 202627 బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, సభలోని సభ్యులందరూ దీనికి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ,ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ ఇందారపు. రామన్న, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల.శ్రీనివాసరావు,కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి ఒంటి పూట బడులు

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**

**పెద్దపల్లి, మార్చి-13 (వుదయం ప్రతినిధి) :**
ఈ నెల 16 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు , ప్రభుత్వ ఆమోదం పొందిన ప్రైవేటు పాఠశాలలు, కేజీబీవీ స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒంటి పూట బడులు నడపాలని తెలిపారు.పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఉన్నట్లయితే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలను నడపాలని, ఇట్టి నిబంధనలు ఏదైనా పాఠశాల యాజమాన్యం ఉల్లంఘించినట్లు దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పరీక్షల భయం వీడితే విజయం మీదే

- **ఆర్కేపీ పట్టణ ఎస్సై శ్రీధర్**

**రామకృష్ణాపూర్ /మార్చి 13 (వుదయం ప్రతినిధి)**
పదో తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధమైంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేటి నుండి పరీక్షల నిర్వహణకు అధికార యంత్రం ఏర్పాట్లు చేసింది. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పట్రా ఎస్సై శ్రీధర్ తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షల భయం వీడితే విజయం మీదేనని విద్యార్థులకు తెలియజేశారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 163 బి ఎన్ ఎస్ ఎస్(144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పట్టణంలోని బిఎల్ ఆల్ఫాన్సా పాఠశాల, తవక్కల్ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు విద్యాశాఖ నిర్వహిస్తుందని నేటి నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు ఉంటాయని ఉదయం తొమ్మిదిన్నర నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమి కూడదని, సభలు ,సమావేశాలు ర్యాలీలో ధర్నాలు చేయరాదని, పరీక్ష జరుగు సమయంలో 500 మీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ కేంద్రాలు ఏప్రిల్ 16 వరకు మూసివేయాలని ఎస్ఐ ఆదేశించారు. ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## మార్చి 16వ తేదీ చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి




**పెద్దపల్లి మార్చి 13 (వుదయం ప్రతినిధి) :**
రాష్ట్రవ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ పిలుపు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం హైకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 17 వేల రూపాయలు ఇవ్వాలి నిత్యవసర వస్తువులు మొత్తం అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే విధంగా ప్రభుత్వమే సరఫరా చేయాలి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మధ్యాహ్న భోజన పథకం రోజుకు ఒక ప్రకటన చేస్తున్నారు మధ్యాహ్న భోజనంలో ఒకరోజు చాపల కూర అని మూడు రోజులు రాగిజావ మూడు రోజులు ఉదయం అని ఉదయం అల్పాహారం మూడు రోజులు ఇడ్లీ పూరి బోండా మూడు రోజులు కిచిడి పులిహోర జీరా రైస్ అని రోజుకు ఒక రకంగా స్టేట్మెంట్లు ఇస్తున్నారు పేపర్ ప్రకటనలకు మాత్రమే సరిపోతున్నాయి ప్రభుత్వం వచ్చి మూడు ఏళ్లు గడుస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి మార్పులు లేవు అట్టి ప్రకటనలు తప్ప మా ప్రభుత్వం వస్తే పదివేల రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచుతామని తెలిపిన ముఖ్యమంత్రి గారు ఇప్పటివరకు ఎలాంటి మాట చెప్పడం లేదు ఒక పూట భోజనంతో ప్రారంభమైన మధ్యాహ్న భోజనంలో పని పెంచుకుంటూ జీతం పెంచకుంటే ఎలా పనిచేస్తారు ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయి కనీస జీతం ఇవ్వకుండా ప్రభుత్వాలు మారిన కొద్దీ మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు రాగుల జావా అల్పాహారం మధ్యాహ్న భోజనం కోడిగుడ్ల ఉడకపెట్టి ఇవ్వడం ఏ ప్రభుత్వం వచ్చినా మధ్యాహ్న భోజన కార్మికులకు జీతభత్యాలు చెల్లించడంలో విఫలమైతుంది మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం నుండి మధ్యాహ్న భోజనంలో ఉదయం రాగి జావా మూడు రోజులు పాలు బిస్కెట్ విద్యార్థులకు ఇవ్వాలని ప్రభుత్వం సాగిస్తుంది అని అట్లాగే అల్పాహారం కూడా మూడు రోజులు ఇడ్లీ పూరి బోండా మిగిలిన మూడు రోజులు కిచిడి పులిహోర కిచిడి పెట్టుటకు సూచనలు జరుగుతున్నాయి మరి మధ్యాహ్న భోజన కార్మికులకు మాత్రం జీతాలను పెంచాలని ఆలోచన ఎక్కడ రావడం లేదు. మరి ఈ పనులు అన్ని చేయాలంటే కచ్చితంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి ఫుల్ టైమర్లుగా గుర్తించి కనీసం 17 వేల రూపాయలు ఇవ్వాలి మధ్యాహ్న భోజన మార్చి 16 తలపెట్టిన చలో అసెంబ్లీ రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెకు సైతం సిద్ధం అవుతున్నారు మళ్ళీ పాఠశాల ప్రారంభం వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు 17 వేలు ఇచ్చి నిత్యవసర వస్తువులు టిఫిన్ గాని రాగిజావ గాని గ్యాస్ గాని మొత్తం సరఫరా చేయాలి వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం వరకు సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాపిత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నావ్ ఇట్లు ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్.



## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**జన్నారం,మార్చ్13 (వుదయం విలేఖరి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు ఎల్పిజి గ్యాస్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ అధికారి శ్రీనివాస్ రావు వివరించారు.అగ్నిప్రమాదంలో చిక్కుకున్నవారిని ఎలా కాపాడాలో,వారికి శ్వాస అందకుంటే,శ్వాస ఎలా అందించాలి, తదితర అంశాలపై ప్రాక్టీకల్ గా చేసి వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సతీష్,వినోద్,ప్రశాంత్,కళ్యాణ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



**ధర్మపురి, మార్చి 13 (వుదయం ప్రతినిధి):**
పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో మండలంలోని పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు తహశీల్దార్,ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఏరుకొండ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు బి.ఎన్.ఎస్. ఎస్ సెక్షన్-163 (పాత సీఆర్‌పీసీ 144) ప్రకారం ఆంక్షలు విధిస్తున్న ట్లు పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అమల్లో ఉంటా యని వెల్లడించారు. పరీక్షా కేంద్రా ల పరిధిలో 100 మీటర్ల వ్యాసా ర్థంలో గుంపులుగా చేరడం, అల్ల ర్లు సృష్టించడం నిషేధమన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థు లు,విధుల్లో ఉన్న సిబ్బంది, బందోబస్తులో ఉన్న పోలీసులు, అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు.మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా ల, జెడ్పీ ఉన్నత పాఠశాల ధర్మపురి,జెడ్పీ ఉన్నత పాఠశాల రాజారంలో పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని తహశీల్దార్ కోరారు.

## పదో తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**కామారెడ్డి, మార్చి 13 (వుదయం):-**
జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పరీక్షా సమయమైన ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (గతంలో 144 సెక్షన్) అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం పూర్తిగా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులను పరీక్షా సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది సైతం మొబైల్ ఫోన్లు వినియోగించరాదని ఎస్పీ కఠిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన బందోబస్తు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పరీక్షల క్రమశిక్షణను కాపాడటంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి




**కరీంనగర్ మార్చి 13 (వుదయం ప్రతినిధి):**
లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారుల, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అధికారులకు మ్యాపింగ్ ప్రత్యేకపై విధివిధానాలను సూచించారు. పది రోజుల్లోగా 80 శాతం లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కామారెడ్డి జిల్లా పోలీసుల ఘనత

- **11 పతకాలతో (1 రజతం, 10 కాంస్యం) సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు**

**కామారెడ్డి, మార్చి 13 (వుదయం):-**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన 'తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్'లో కామారెడ్డి జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 11 పతకాలు (1 రజతం, 10 కాంస్యం) సాధించారు. జిల్లాకు గర్వకారణంగా నిలిచిన విజేతలను, టీం ఇంచార్జ్ అయిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలు అందజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఒక దివ్యౌషధంలా పని చేస్తాయని, ఇవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని" తెలిపారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొంటూ, పతకాలు సాధించిన వారు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత పట్టుదలతో కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.పోటీల ఫలితాల్లో భాగంగా, టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌లో పీసీ జి.తిరుపతి, రజత పతకం సాధించగా, ఆర్చరీలో పీసీ ఎన్. సరిచంద్, పవర్ లిఫ్టింగ్ 66 కిలోల విభాగంలో పీసీ జనకిరామ్, రెజ్లింగ్ 92 కిలోల విభాగాల్లో పీసీ బాలరాజ్, ఏఆర్‌పీసీ జె. అంకోష్, 97 కిలోల విభాగంలో ఏఆర్‌పీసీ ఎన్. ప్రభు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మహిళా విభాగంలో 30 కిలోమీటర్ల సైక్లింగ్‌లో డబ్ల్యూపీసీ ఎం. రజిత, కబడ్డీ పోటీల్లో డబ్ల్యూహెచ్‌సీ డి. బుజ్జి, డబ్ల్యూపీసీ బి. సవితారాణి, డబ్ల్యూపీసీ ఎం.రేఖ, డబ్ల్యూపీసీ కె.ప్రియాంకల బృందం కాంస్య పతకాలతో జిల్లా కీర్తిని చాటారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**కామారెడ్డి, మార్చి 13 (వుదయం):-**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం సదాశివనగర్ – కుప్రియాల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీవో మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డిఎల్పీవో శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత, పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంజన్న ఆశీర్వాద యాత్ర కు తరలిరండి

**కొండగట్టు వరకు పాదయాత్ర.**

**తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**కరీంనగర్ మార్చి 13 (వుదయం ప్రతినిధి):**
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం నాటి సమావేశంలో కోరారు.ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు అప్పజేప్పే క్రమంలో ఈ పాదయాత్ర ను తలపెట్టినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ పై మొదటిసారి కాషాయపు జెండా ఎగిరేలా సహకరించిన అంజన్న భక్తులకు, హిందుత్వ వాదులకు సేవచేసే భాగ్యం కల్పించిన ఆ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర లో పాల్గొనేవారంతా శనివారం ఉదయం 6:30 గం.లకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకొని, అల్పాహారం ముగించుకొని బండి సంజయ్ తో పాద యాత్ర లో పాల్గొనాలని సూచించారు. హనుమాన్ భక్తులు, హిందుత్వ వాదులు,ధర్మాన్ని నమ్ముకున్నవారు, బీజేపీ కార్యకర్తలు తదితర వర్గాల ప్రజలంతా తప్పకుండా హాజరై ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఎల్పీజీ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

- గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు సరఫరాలో లోటు రానివ్వం
- జిల్లాలో సాగు, తాగునీటి సమస్య లేదు
- పంటలు చేతికి వచ్చే వరకు విద్యుత్, సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ మార్చి 13 (వుదయం ప్రతినిధి)** జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు.

ఇరాన్ పై యుద్ధం, హర్మ్యూజ్ గుండా రావాల్సిన చమురు నౌకలు ఆగిపోవడం వంటి సమస్యల వల్ల ఎల్.పి.జి సిలిండర్ల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలెండర్ల సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకునేందుకు జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తూ తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను సూచించారు. జిల్లాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిలిండర్ల వినియోగం, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . గృహావసరాలకు వాడే సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కమర్షియల్ వినియోగాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ ద్వారా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఇరిగేషన్ పై సమీక్షిస్తూ రబీ పంటలు కోతలు పూర్తి అయ్యే వరకు రైతులకు సాగు నీటి సమస్య అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగు తాగునీటికి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోరు బావుల పై ఆధారపడిన రైతులకు విద్యుత్




సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులు కేవలం వరి పంట సాగు మాత్రమే చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను సూచించారు. పామాయిల్ పంటల సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### 2,50,277 ఎల్పీజీ కనెక్షన్లు

కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాలో 2,50,277 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని, గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి. 15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగింది తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 411002 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, జవారి , వేరుశెనగ వివిధ




రకాల పంట సాగు జరిగిందని, పంట సాగుకు కావలసిన సాగునీటి వినియోగానికి కావలసిన నీటి సరఫరా కి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ లో 72.4928 టీఎంసీల నీటి నిల్వ ఉందని, రానున్న వేసవి కాలంలో జిల్లాలో త్రాగునీటి సాగునీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రబీ సీజన్ కు సంబంధించి త్వరలో కోతలు ప్రారంభం అవుతాయని అప్పటి వరకు సాగు నీటికి ఎక్కడ సమస్యలు లేవన్నారు. తాగు నీటికి సైతం సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తుగానే గోదాములు చూసుకోవడం, అవసరం మేరకు గన్ని బ్యాగులు సమకూర్చుకోవడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులకు వెల్లడించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్, ఇరిగేషన్ సి. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ .ఈ పార్థసారథి, నీటిపారుదల శాఖ అధికారి మురళి, సివిల్ సప్లై అధికారి నరసింహారావు, వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు బిపిఎల్ డిస్ట్రిబ్యూటర్ సచిన్ పాల్గొన్నారు.

## వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా సరఫరా

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి)** గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల ను కొరత లేకుండా వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గ్యాస్ సిలిండర్ల, రబీ పంటలకు సాగునీరు సరఫరా, వరి ధాన్యం కొనుగోలు అంశాలపై శుక్రవారం హైదరాబాదు నుంచి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంటల కోత వరకు లష్కర్ స్థాయి నుంచి సిఈ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగునీటి సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంబంధిత నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రైతుల పంటలు చేతికొచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకుంటూ గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సరఫరాలో వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని, పంటల స్టోరేజ్ పాయింట్స్ గుర్తించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయిల్ పామ్, ఉద్యాన పంటలపై రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల కొరతపై కొన్ని మీడియా, సామాజిక మాధ్యమంలో వస్తున్న వార్తల పట్ల ప్రజలు అపోహలకు గురికాకుండా సంబంధిత శాఖల అధికారులు గ్యాస్ ఏజెన్సీలపై పర్యవేక్షణ చేయాలన్నారు. గ్యాస్ నిల్వలు తగ్గిపోతాయనే అపోహతో కొంతమంది వినియోగదారులు ముందుగానే గ్యాస్ బుకింగ్ చేసుకోకుండా బుకింగ్ పీరియడును 15 రోజుల నుంచి 25 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం 99 రోజుల పాటు నిర్విఘ్నంగా కొనసాగించాలని ఆదేశించారు. ఏప్రిల్ రెండవ తేదీన గ్రామ, వార్డు సభలను నిర్వహించి అందులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. గద్వాల ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధించిన శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రబీలో పంటలు వేసుకున్న రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పామ్ పంటల సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కలిగించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రబీ పంటలకు స్టోరేజ్ పాయింట్స్ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, పిజెపి ఎస్ఈ రహీముద్దీన్, ఈఈ శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఎక్లాస్‌పూర్ పంచాయతీ కార్యదర్శి



**అలంపూర్ మార్చి 13 (వు దయం ప్రతినిధి)** గద్వాల జిల్లా అయిజ మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. రంగన్న రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసిబి వారికి పట్టుబడ్డాడు. ఇందిరమ్మ ఇంటి బిల్లులకు సంబంధించి 20వేలు డిమాండ్ చేయగా చివరికి 15వేల కు ఒప్పందం కుదుర్చుకున్నాడు. శుక్రవారం 15వేల రూపాయలు ఎంపిడివో కార్యాలయం తీసుకోగా ఏసీబీ డిఎస్పీ బాలకృష్ణ వారు నగదు తో సహా పట్టుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064కు, సోషల్ మీడియా ఫేస్ బుక్, ట్విట్టర్, క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు దారుని పేరు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.




## ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచండి

**సాయి కృప ఆసుపత్రి సీజ్,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చి 13(వుదయం ప్రతినిధి)** జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, కమిటీ సభ్యులు ఐ.ఎం.ఏ డిస్టిక్ ప్రెసిడెంట్ డాక్టర్ చెన్నయ్య, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి నాయక్, అధికారులు పాల్గొన్నారు. కొల్లాపూర్ పట్టణంలో ఉన్న సాయికృప ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల ఒక బాలికకు అక్రమంగా అబార్షన్ నిర్వహించారనే ఆరోపణలపై కమిటీ చర్చించింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆసుపత్రిని సందర్శించి సమర్పించిన నివేదికలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సాయికృప ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్కానింగ్ సెంటర్ల ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 38 స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ లో పొందుపరిచిన నిబంధన మేరకు ఆసుపత్రులు కొనసాగుతున్నాయా లేదా అన్న అంశంపై వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ జరపాలని కోరారు. స్కానింగ్ సెంటర్ల పై పటిష్ట నిఘా పెట్టాలని, ఇబ్బందులు ఉంటే పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిస్ట్రేషన్ మరియు రెగ్యులేషన్ చట్టం, 2010 ప్రకారం, ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు మరియు నర్సింగ్ హోమ్‌ల నిర్వహణ తదితర అంశాలపైనా దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ డెమో రాజగోపాల్ చారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణను వేగంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**సంగారెడ్డి, మార్చి 13, వుదయం:** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించడంతో పాటు బీఎల్ఓలకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ సవరణ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే ఉత్సాహంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. డీఎస్ఈ పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓ పటాన్ చెరువు అంబదాస్ రాజేశ్వర్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి , ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా..

**గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి)** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు ఉండకుండా ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలన్నారు. అన్ని బూత్ లెవల్ అధికారులకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫార్మ్స్, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే విధంగా కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. డీఎస్ఈ (డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్) పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్ఓలు అంకితభావంతో పనిచేయాలని, సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, తహసిల్దార్ హరికృష్ణ, సి సెక్షన్ సూపరిడెంట్ మంజుల, ఎన్నికల విభాగం అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.7,500కు పెంచాలని డిమాండ్







**సంగారెడ్డి వుదయం :** ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్‌ను రూ.7,500కు పెంచాలని జాతీయ సంఘర్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సిద్ధేశ్వర్ సులుగంటి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు శ్రీ అశోక్ రావత్, ప్రధాన కార్యదర్శి శ్రీ వీరభద్ర సింగ్ రజావత్, ప్రధాన సమన్వయకర్త శ్రీ రమాకాంత్ నర్దండ్, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ కరవదే, ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. కనీస పెన్షన్ పెంపు జరిగే వరకు ధర్నాలు, ఆందోళనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్లమెంట్ సభ్యులు కనీస పెన్షన్ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తూ, తదుపరి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల ప్రతినిధులతో పాటు మెదక్ జిల్లా తరపున నరసింహులు, కాశి రాములు, పాండురంగ, విజయభాస్కర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
**నేటి నుంచి పరీక్షలు**
**భారీ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు**

**గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి)** పదో తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 14వ తేదీ నుంచి మొదలయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లాలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై ఆయా మండలాల తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో వారి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులతో పాటు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, వైద్య చికిత్స, తదితర ఏర్పాట్లపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పి శ్రీనివాసరావు, డిఇఓ విజయలక్ష్మి , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం పర్యటనకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం గద్వాలలో పర్యటిస్తున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు గద్వాలకు వస్తున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వెనుక ఉన్న హెలిప్యాడ్ వద్ద ఎస్పి శ్రీనివాసరావు తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కళ్యాణ వేదిక వద్దకు కలెక్టర్ చేరుకుని సీఎం పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వివాహ వేదిక వద్ద సీఎం పర్యటనకు చేసిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, డిఎస్పి మొగిలయ్య, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవేపై ప్లాస్టిక్ చెత్త వేయొద్దు

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, మార్చి 13 (వుదయం):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అధికారుల ద్వారా అడ్లూర్ శివారులో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. హైవే పైన ఉన్న అన్ని డాబా హోటళ్లకు పంచాయతీ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి, వారికి సంబంధిత లైసెన్సులు ఉన్నాయా లేదా, అలాగే నేషనల్ హైవే అధికారుల అనుమతి తీసుకున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రయాణికులు , ప్రజలు నేషనల్ హైవే పైన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్, ఫుడ్ వేస్టేజ్, పేపర్ వేస్టేజ్ వంటి చెత్తను వేయకుండా రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా గ్రామపంచాయతీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీవోలు సంయుక్తంగా తనిఖీ చేసి, నేషనల్ హైవే అనుమతులు , గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని ఆదేశించారు. హోటళ్ల నుండి వచ్చే చెత్తను రోడ్డుపై వేస్తే సంబంధిత గ్రామ పంచాయతీలు అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు.



# కల్తీ వంట నూనెపై అధికారుల తనిఖీలు

**కోదాడ, మార్చి 13:(వుదయం )**సూర్యాపేట జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసి ఉంచిన వంట నూనెలపై శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారి పోలీసులతో కలిసి పరిశీలనలు చేపట్టారు. ఫిర్యాదు నేపథ్యంలో వంట నూనెను రవాణా చేస్తున్న ఒక ఆటో మరియు ట్యాంకర్ వాహనాన్ని పరిశీలించారు. ఇన్వాయిస్ బిల్ ఆధారంగా ట్యాంకర్‌లో ఉన్నది స్వీట్ ఆయిల్ కాకుండా రైస్ బ్రాన్ రిఫైన్డ్ ఆయిల్ అని గుర్తించారు. ట్యాంకర్ నుంచి టిన్ డబ్బాల్లో నూనె నింపి ఆటోలో నిల్వ చేసినట్లు తెలిసింది. ఈ నూనెను కోదాడలో ఎవరికి సరఫరా చేయాల్సి ఉందో ఇంకా నిర్ధారించాల్సి ఉంది. పరిశీలనలో ట్యాంకర్‌కు FSSAI లైసెన్స్ ఉన్నప్పటికీ ఆటో వాహనానికి లైసెన్స్ లేకపోవడం గుర్తించారు. ట్యాంకర్‌లో రవాణా సమయంలో సరైన లాకింగ్ లేదా సీలింగ్ వ్యవస్థ లేకపోవడం కూడా గమనించారు. ట్యాంకర్ , ఆటో వాహనాల నుంచి వంట నూనె నమూనాలను సేకరించి పరీక్షల కోసం స్టేట్ ఫుడ్ లాబొరేటరీ, హైదరాబాద్ కు పంపించారు. పరీక్షల్లో కల్తీ నిర్ధారణ అయితే సంబంధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. ఆహార పదార్థాల్లో కల్తీపై అనుమానం ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని జోనల్ ఫుడ్ కంట్రోలర్ సూచించారు. ఫిర్యాదుల కోసం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రభాకర్ 91332 91926) ను సంప్రదించాలని తెలిపారు.





# వ్యాపారాలలో నకిలీ, కల్తీ మోసాలను అరికట్టాలి

## బడుగుల సైదులు



**కోదాడ, మార్చి 13(వుదయం)** వ్యాపారాలలో జరుగుతున్న నకిలీ, కల్తీ మోసాలను తక్షణమే అరికట్టాలని సామాజిక, ఆర్థిక విశ్లేషకులు బడుగుల సైదులు అన్నారు. మార్చి 15న జరగనున్న అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కోదాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్లైన్, ఆఫ్లైన్ మార్కెట్లలో జరుగుతున్న మోసాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 1986, 2019 వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం వినియోగదారులకు నాణ్యత, ధర, భద్రతపై చట్టబద్ధ హక్కులు ఉన్నాయని తెలిపారు. వస్తువులు లేదా సేవల్లో లోపాలు ఉంటే వినియోగదారుల కోర్టులను ఆశ్రయించవచ్చని, అలాగే కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915కు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. "సురక్షిత ఉత్పత్తులు – నమ్మకమైన వినియోగదారులు" అనే థీమ్‌తో జరగనున్న ఈ దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

# సత్తుపల్లి నుంచి హైదరాబాద్‌కు ప్రతిరోజు 6 ఏసీ బస్సులు, 17 సూపర్ లగ్జరీ బస్సులు : డీఎం జీ.లక్ష్మీనారాయణ






**సత్తుపల్లి మార్చి 14 (వుదయం ప్రతినిధి)** సత్తుపల్లి డిపో నుండి ప్రతిరోజు హైదరాబాదుకు, హైదరాబాదు నుండి సత్తుపల్లికి 6 ఏసి బస్సులు ,17 సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ బస్సుల సమయపాలన వివరాలు.సత్తుపల్లి నుండి హైదరాబాదు.ఉదయం..7.45( బి హెచ్ఈఎల్ ),9.15( బీహెచ్ఈఎల్ ),10.00 (బీహెచ్ఈఎల్)రాత్రి..9.00(బీహెచ్ఈఎల్),9.45(బీహెచ్ఈఎల్),10.30(బీహెచ్ఈఎల్)బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ఏసి ఉదయం...8.00,9.00,10.00 రాత్రి.9.00,10.00,11.00

**సత్తుపల్లి నుంచి హైదరాబాదు సూపర్ లగ్జరీ సమయపాలన వివరాలు**

3.40 ఎంజీబీఎస్,5.10 ఎంజీబీఎస్,6.00 బీహెచ్ఈఎల్, 7.30 ఎంజీబీఎస్,8.20 బీహెచ్ఈఎల్,8.45 జీడిమెట్ల,9.40 ఈసీఐఎల్, 10.45 ఎంజీబీఎస్, మధ్యాహ్నం...12.30 ఎంజీబీఎస్,2.00 ఎంజీబీఎస్, 3.30 ఎంజీబీఎస్, సాయంత్రం. 4.00 ఎంజీబీఎస్,రాత్రి.9.00 ఈసీఐఎల్,9.30 బీహెచ్ఈఎల్, 10.00 బీహెచ్ఈఎల్, 10.15 జీడిమెట్ల, 10.40 గచ్చిబౌలి,11.15 లహరి స్లీపర్,

**హైదరాబాదు నుంచి సత్తుపల్లి సూపర్ లగ్జరీ బస్సుల సమయపాలన వివరాలు**

ఉదయం4.40 ఎంజీబీఎస్ నుండి, 5.50 ఎంజీబీఎస్ నుండి, 6 20 బీహెచ్ఈఎల్ నుండి, 7.00 ఎంజీబీఎస్ నుండి, 7.00 బీహెచ్ఈఎల్ నుండి, 7.15 జీడిమెట్ల నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 11.15 బీహెచ్ఈఎల్ నుండి,మధ్యాహ్నం 2.20 ఎంజీబీఎస్ నుండి, సాయంత్రం 4.15 ఎంజీబీఎస్ నుండి,6.00 ఎంజీబీఎస్ నుండి,రాత్రి 8.40 గచ్చిబౌలి నుండి, 8.45 ఎంజీబీఎస్ నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 9.20 జీడిమెట్ల నుండి, 9.20 లహరి స్లీపర్ బీహెచ్ఈఎల్ నుండి, 9.40 బీహెచ్ఈఎల్ నుండి,అదేవిధంగా సత్తుపల్లి నుండి తిరుపతి మధ్యాహ్నం 3 గంటలకు, తిరుపతి నుండి సత్తుపల్లి మధ్యాహ్నం 3 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు.

# మహీంద్రా అండ్ మహీంద్రా జాబ్ డ్రైవ్ విజయవంతం



**సంగారెడ్డి వుదయం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (DEET) ఆధ్వర్యంలో నిర్వహించిన మహీంద్రా & మహీంద్రా ట్రాక్టర్స్ మెగా జాబ్ డ్రైవ్ విజయవంతంగా జరిగింది. సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఈ జాబ్ డ్రైవ్ ద్వారా జహీరాబాద్‌లోని మహీంద్రా & మహీంద్రా ప్లాంట్‌లో 800కు పైగా ఉద్యోగాల భర్తీ లక్ష్యంగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. మార్చి 13న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ జాబ్ డ్రైవ్‌కు యువత నుంచి మంచి స్పందన లభించింది. మొత్తం 756 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, మొదటి దశ టెలిఫోనిక్ ఇంటర్వ్యూలో 295 మంది ఎంపికయ్యారు. వారిలో 125 మంది ప్రత్యక్షంగా జాబ్ డ్రైవ్‌కు హాజరయ్యారు. చివరగా 78 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభించి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ జాబ్ డ్రైవ్‌లో ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించారు. ముఖ్యంగా మెషినింగ్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్ వంటి సాంకేతిక విభాగాలతో పాటు క్వాలిటీ మరియు లైన్ సపోర్ట్ విభాగాల్లో ఉద్యోగాల కోసం ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంగారెడ్డి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని ప్రారంభించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్‌కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జ నాయక్, మహీంద్రా & మహీంద్రా స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్ డాన్ లెవిస్, జహీరాబాద్ ప్లాంట్ హెడ్ వి.ఎస్. రామ్, డీఈఈటీ ప్రతినిధులు పి. వంశీధర్ రెడ్డి, డాక్టర్ ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TGIIC) చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించిన ఈ జాబ్ డ్రైవ్ విజయవంతం కావడంతో సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి ప్రాంతాల్లో నిర్వహించనున్న రాబోయే జాబ్ డ్రైవ్‌లలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

# మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 13(వుదయం ప్రతినిధి):** మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మదిన మస్జీద్ లో ఏర్పాటు చేసిన ఇస్తారు విందులో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింప చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మండల మైనారిటీల అభివృద్ధికి కోటి నలభై లక్షలు మంజూరు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతూ పేదలకు రంజాన్ తోఫాలను అందిస్తుందని అన్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందంగా గడుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మదీనా మజీద్ అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్రార్కురేసి నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# సమ్మయ్యగౌడ్‌ను సత్కరించిన మండలి పక్ష నేత సిరికొండ

**ది బెస్ట్ రైటర్ ఆఫ్ ద ఇయర్ 2026 అవార్డు గ్రహీత,సీనియర్ జర్నలిస్టుకు దక్కిన అరుదైన గౌరవం**







**హైదరాబాద్, వుదయం :** సీనియర్ జర్నలిస్టు , ది బెస్ట్ రైటర్ ఆఫ్ ద ఇయర్ 2026 అవార్డు గ్రహీత ,డాక్టర్ టీవీ సమ్మయ్య గౌడ్ ను మండలి పక్ష నేత మాజీస్పీకర్ సిరికొండ మధుసూధనాచారి ఘనంగా సన్మానించారు.అవార్డు గ్రహీత డాక్టర్ సమ్మయ్యగౌడ్ ను, ఎమ్మెల్సీ సిరికొండ భూపాలపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. సికింద్రాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ లోని సిటీ కల్చరర్ ఆడిటోరియం వేదికపై ఈ నెల 10న రాత్రి ఆయనకు ఈ విశిష్ట పురస్కారం దక్కింది. 31 డిసెంబర్ 2024న టీవీ సమ్మయ్య గౌడ్ అరుదైన గౌరవ డాక్టర్ పురస్కారం అందుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రమైన గణపురంకు చెందిన ఆయన, గత 30 సంవత్సరాల నుంచి వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేస్తు న్నారు.ప్రస్తుతం నారద పత్రిక స్టేట్ చీఫ్ బ్యూరోగా కొనసాగుతున్నారు.



**200లకు పైగా రాసిన కథలు**

సామాజిక హితం కోరి చైతన్యవంతమైన అనేక స్ఫూర్తిదాయక గేయాలు, కవితలు, 200మించి కథలు రాసిన, సీనియర్ రైటర్ కూడా ఆయిన సమ్మయ్యగౌడ్ చేసే విశేష సాహిత్య సేవను గుర్తించిన స్ఫూర్తి ఫౌండేషన్, ప్రోత్సాహకరంగా ఆయనకు ద బెస్ట్ రైట్ ఇయర్ 2026 గా అవార్డు అందించి సత్కరించింది. ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ స్ఫూర్తి రీసెర్చ్ అకాడమీ (న్యూఢిల్లీ) సంస్థ ఆయనని అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సమ్మయ్యను ఆరాత్రి శాలువ,అవార్డుతో ఘనంగా సత్కరించింది. సంస్థ ఫౌండర్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆయనను ఎంపిక చేసి,తనచేతుల మీదుగాఈ అవార్డు అందించి ప్రోత్సహించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వుదయం పత్రిక ఎడిటర్ అగస్టీన్ ,నారద పత్రిక సీఈవో శ్రీనివాస్ లు అవార్డు గ్రహీత సమ్మయ్యను అభినందించి సత్కరించి ప్రోత్సహించారు.




# ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు

- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- గుమ్మడిదల మున్సిపాలిటీలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**గుమ్మడిదల మార్చి 13(వుదయం)** మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అధికారిక కార్యక్రమాలకు ఆధార్ కార్డు అత్యంత కీలకమైనదిగా ఉండటంతో గుమ్మడిదల మండల పరిధిలో ఆధార్ సేవలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వివరాల సవరణ కోసం ఇతర మండలాలు, మున్సిపాలిటీలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గుర్తించి సంబంధిత అధికారులతో చర్చించిన అనంతరం గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయంలోనే ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపారు. దీంతో ఇప్పుడు స్థానిక ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలు సులభంగా అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.

ఈ సందర్భంగా శుక్రవారం నిర్వాహకులు దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వివరాల సవరణ వంటి సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సారెడ్డిగారి పద్మ, ఆకుల మాధవి, కత్తుల రమేష్, అభిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, బెంబడి సంజీవరెడ్డి, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, సారెడ్డి గారి వెంకట్రాం రెడ్డి, హుస్సేన్, తుపాకుల రాజు, మద్ది శేఖర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, నరహరి ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం**

**గోదావరిఖని:** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చిన్న వయసులోనే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని సూచించారు. యువతలో ఉన్న ఉత్సాహం, శక్తిని క్రీడలు, చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని తెలిపారు. మత్తు పదార్థాల వైపు వెళ్లితే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఎవరికైనా మత్తు పదార్థాల అలవాటు ఉన్నట్లు తెలిసితే వారిని ముందుగా మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.


**రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువకులే..**

రోడ్డు భద్రతపై కూడా ఆయన సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువకులే బాధితులవుతున్నారని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ఎల్లప్పుడూ రహదారి ఎడమ వైపున ప్రయాణిస్తూ, భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

గతంలో అపరిచితులు ఇచ్చే చాక్లెట్లు తీసుకోవద్దని చెప్పేవారని, ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు, మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు. అందువల్ల మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం పాటల ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ వినియోగాన్ని నివారించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ధరలను పెంచిన ఆడి ఇండియా



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా తన కార్ల ధరలను పెంచుతున్నట్టు గురువారం ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అన్ని కార్ల ధరలను 2 శాతం వరకు పెంచనున్నట్లు తెలిపింది. వాహనాల తయారీలో కీలకమైన ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం, కరెన్సీ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని పాక్షికంగానైనా భర్తీ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కంపెనీ వివరణ ఇచ్చింది. ధరల పెంపు విధానం కారు మోడల్, వేరియంట్‌ను వేర్వేరుగా ఉంటుందని, కార్ల ఎక్స్-షోరూమ్ ధరలపై ఈ పెంపు అమలవుతుందని ఆడి ఇండియా డైరెక్టర్ బల్బీర్ సింగ్ దిల్లో స్పష్టం చేశారు.

# బిజినెస్

# 3.21 శాతానికి పెరిగిన రిల్ ద్రవ్యోల్బణం



దేశ రిల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి వినియోగదారుల ధరల ఆధారిత రిల్ ద్రవ్యోల్బణం(సీపీఐ) 3.21 శాతానికి చేరుకుంది.దీనికి ప్రధానంగా అంతర్జాతీయంగా వాణిజ్య, భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావంతో పాటు కీలక ఆహారపదార్థాలు, దుస్తులు, వినియోగ వస్తువుల ధరలు పెరగడమే కారణం. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం(ఎన్ఎస్ఓ) గురువారం డేటాను విడుదల చేసింది. కొత్త 2024 బేస్ ఇయర్ సిరీస్ ప్రకారం.. జనవరిలో 2.75 శాతంగా నమోదైన రిల్ ద్రవ్యోల్బణం, గత నెలలో 47 బేసిస్ పాయింట్లు పెరిగింది. అయితే, ఇప్పటికీ సీపీఐ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) 4 శాతం లక్ష్యం కంటే తక్కువగానే ఉంది. ఎన్ఎస్ఓ డేటా ప్రకారం, ముఖ్యంగా రిల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకు ఆహార పదార్థాల, బంగారం, వెండి లాంటి విలువైన లోహాల ధరలు పెరగడం, ఇదే సమయంలో మధ్య ప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పుంజుకోవడం వంటి అంశాలు ప్రభావితం చేశాయి. ఫిబ్రవరిలో కూరగాయలు, తృణ ధాన్యాల ధరలు పెరగడంతో ఆహార ద్రవ్యోల్బణం 3.75 శాతానికి చేరింది. గ్రాణ ప్రాంతాలతో పోలిస్తే నగరాల్లో ధరల ఒత్తిళ్లు కొంచెం ఎక్కువగా ఉండటంతో పట్టణ ద్రవ్యోల్బణం 3.32 శాతంగా, గ్రాణ ద్రవ్యోల్బణం 3.07 శాతంగా నమోదైంది.

### ఫుడ్ డెలివరీలపై తీవ్ర ప్రభావం

## చూపుతున్న ఎల్‌పీజీ సంక్షోభం



పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే రెస్టారెంట్లు, చిన్న చిన్న హోటళ్లు ఎల్‌పీజీ గ్యాస్ కొరత వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.ఈ పరిస్థితి కొన్ని రంగాలలో ధరలు పెరుగుదల, తక్కువ ఉత్పత్తి లాంటి ఆందోళనలను రేకెత్తిస్తోంది. అయితే, ఈ సంక్షోభం ఫుడ్ డెలివరీ రంగంపైనా ఎక్కువగా ఉందని, పూర్తిగా ఈ రంగం కార్యకలాపాలు దెబ్బతినేల ఉన్నాయని గిగ్ వర్కర్స్ యూనియన్ చెబుతోంది. దీనికి సంబంధించి గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్(జీఐపీఎస్‌డబ్ల్యూయూ) సోషల్ డియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఎక్కువ సమస్యను సృష్టించింది. దీనివల్ల డెలివరీ ఏజెంట్లకు పనుల్లేవని పేర్కొంది. రెస్టారెంట్లు, ధాబాలు, క్లౌడ్ కిచెన్‌లు, క్యాటరింగ్ సేవలు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు తమ దుకాణాలను మూసేయాల్సి వచ్చింది. ఇప్పటికే జొమాటో, స్విగ్గీ లాంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఆర్డర్లు 50-60 శాతం క్షీణించాయి. డెలివరీ ఏజెంట్ల నుంచి తమకు పెద్ద ఎత్తున ఎంక్వైరీలు వస్తున్నాయి. రోజుకు 30 డెలివరీలు చేసే ఉద్యోగులు కూడా ఇప్పుడు 5-10 మాత్రమే చేస్తున్నారు. డెలివరీలు తగ్గిపోవడం వల్ల కంపెనీలు కూడా ఏజెంట్ల ఐడీలను ఇన్-యాక్టివ్ చేసే ప్రమాదం ఉంది. దీని పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని యూనియన్ తెలిపింది. గిగ్ కార్మికులకు స్థిరమైన వేతనాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు లేవని, సిరఫరా షాక్‌లు, ఆర్థిక అంతరాయాల సమయంలో వారు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అత్యవసర జోక్యం కోరుతూ కేంద్ర కార్మిక శాఖకు లేక రాశామని యూనియన్ పేర్కొంది.

# రూ.49,999 కే టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్



టీవీఎస్ మోటార్ కంపెనీ తన సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ టీవీఎస్ ఆర్బిటర్ ద్వారా భారత ఈవీ మార్కెట్లో సరికొత్త విప్లవానికి తెరలేపింది. పెట్రోల్ ధరల భారం పెరుగుతున్న తరుణంలో, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ అనే వినూత్నమైన సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల వినియోగదారులు స్కూటర్ కొనేటప్పుడు బ్యాటరీ ధరను చెల్లించాల్సిన అవసరం లేదు. ఫలితంగా, టీవీఎస్ ఆర్బిటర్ వీ1 బేస్ వేరియంట్‌ను కేవలం ?49,999 (ఎక్స్‌షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరకే సొంతం చేసుకోవచ్చు. ఒకవేళ రు బ్యాటరీని కూడా కొనుగోలు చేయాలనుకుంటే, ఈ స్కూటర్ ధర ?84,500 గా ఉంటుంది. ఈ స్కీమ్ కింద బ్యాటరీ కోసం నెలకు కేవలం రూ. 862 నుండి ప్రారంభమయ్యే అద్దె ప్లాన్లను కంపెనీ ఆఫర్ చేస్తోంది. దీనివల్ల స్కూటర్ కొనుగోలు చేసేటప్పుడు అయ్యే ప్రారంభ పెట్టుబడి గణనీయంగా తగ్గుతుంది. సాంకేతిక వివరాల్లోకి వెళితే, టీవీఎస్ ఆర్బిటర్ ప్రధానంగా రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. ఆర్బిటర్ వీ1 మోడల్ 1.8 *చిష్ట బ్యాటరీతో వస్తుంది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 86 కిలోటర్ల (ఎఆఅ) రేంజ్ ఇస్తుంది. ఇక ప్రీమియం మోడల్ అయిన ఆర్బిటర్ వీ2 ధరను కంపెనీ 99,900 గా నిర్ణయించింది. ఇందులో అమర్చిన 3.1 *చిష్ట భారీ బ్యాటరీ ద్వారా ఏకంగా 158 కిలోటర్ల మేర ప్రయాణించవచ్చు. ఈ రెండు స్కూటర్లలోనూ 34 లీటర్ల విశాలమైన 'అండర్ సీట్ స్టోరేజీ' ఉంది, ఇది రెండు హెల్మెట్లు పెట్టుకోవడానికి వీలుగా డిజైన్ చేయబడింది. అదనంగా, ఈ స్కూటర్లకు 5 ఏళ్లు లేదా 70,000 కిలోటర్ల వరకు బ్యాటరీ వారంటీని కంపెనీ అందిస్తోంది. వినియోగదారులకు బ్యాటరీ లైఫ్, అలాగే నిర్వహణపై పూర్తి భరోసాను ఇస్తుంది. ఈ స్కూటర్ కేవలం బడ్జెట్ ధరకే పరిమితం కాకుండా, అత్యున్నత సాంకేతిక ఫీచర్లతో నిండి ఉంది. ఇందులో 5.5 అంగుళాల ఎల్‌సీడీ క్లస్టర్ ఉంది. ఇది స్మార్ట్‌కనెక్ట్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అందిస్తుంది. దీని ద్వారా కాల్, ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు, టర్న్ బై టర్న్ నావిగేషన్ వంటి సదుపాయాలను రైడర్ పొందవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా, టీవీఎస్ ఇందులో వాట్సప్ ద్వారా పేరెంట్ కంట్రోల్ అనే ప్రత్యేక ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలు స్కూటర్ నడిపేటప్పుడు వారి ప్రయాణాన్ని పర్యవేక్షించవచ్చు. హిల్ హోల్డ్ అసిస్ట్, క్రూయిజ్ కంట్రోల్, రివర్స్ పార్క్ అసిస్ట్ వంటి ఫీచర్లు నగర ట్రాఫిక్‌లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి.

## ఆగని స్టాక్ మార్కెట్ల నష్టాలు



భారతీయ ఈక్విటీ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. పెరుగుతున్న చమురు ధరలు, బలహీన గ్లోబల్ మార్కెట్లు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు కొనసాగుతుండటంతో ఈక్విటీలపై ఒత్తిడి పెరిగింది. క్రూడ్ ధర ల ప్రభావం మనదేశంపై ఎక్కువగా ఉంటుంది. ఇది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పెంచుతాయని, కరెంట్ ఖాతా లోటును పెంచుతాయనే ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 829.29 పాయింట్లు క్షీణించి 76,034కు, నిఫ్టీ 227.70 పాయింట్లు నష్టపోయి 23,639 వద్ద ముగిశాయి. కీలక ఆటో, బ్యాంకింగ్, కేపిటల్ గూడ్స్ రంగాలలో అనేక కీలక కంపెనీల స్టాక్‌లలో అమ్మకాలు కనిపించాయి. దీనివల్ల ఇన్వెస్టర్లు ఒక్క రోజే రూ. 5.63 లక్షల కోట్లు నష్టపోయారు. బీఎస్ఈ మార్కెట్ క్యాప్ రూ. 436.27 లక్షల కోట్లకు చేరుకుంది.

# సమంత ఫ్యాషన్ బ్రాండ్ 'ట్రూలీ SMA' పాంటలూన్స్‌లోకి..



భారతదేశంలో అత్యంతగా అభిమానించే, విశ్వసనీయ ఫ్యాషన్ రిటైలర్ అయిన పాంటలూన్స్ తాజాగా నటి, ఫ్యాషన్ ఐకాన్ సమంతా రూత్ ప్రభు స్థాపించిన సమకాలీన ఫ్యాషన్ లేబుల్ ట్రూలీ SMA ఆవిష్కరణను ప్రకటించింది. పాంటలూన్స్‌లో ట్రూలీ SMA ఈ మొదటి ఆవిష్కరణ కార్య క్రమం అనేది పాంటలూన్స్ ప్రచారకర్తగా నటితో ఈ బ్రాండ్ కొనసాగుతున్న అనుబంధాన్ని కూడా నిర్మిస్తుం ది, భాగస్వామ్యాన్ని మరింత లోతుగా మిళితం చేస్తుంది. ఆధునిక భారతదేశ మారుతున్న శైలిని ప్రతిబింబించే ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ లేబుల్స్‌ను కస్టమర్లకు అందించే పాంటలూన్స్ నిబద్ధతను ఈ బ్రాండ్ ప్రవేశం మరింత బలపరుస్తుంది. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ నుండి వచ్చిన పాంటలూన్స్ అనేది యువతకు నచ్చే ఉల్లాసభరితమైన, సరికొత్త ఫ్యాషన్ గమ్యస్థానం.నేటి మహిళలు తన వార్డ్‌రోబ్ నుండి ఏమి కోరుకుంటున్నారో స్పష్టంగా అర్థం చేసుకుని, పాంటలూన్స్ తన ఫ్యాషన్ పోర్ట్‌ఫోలియోను ఆకాంక్ష మరియు ప్రాప్యతను సమతుల్యం చేసే బ్రాండ్‌లతో విస్తరిస్తూనే ఉంది. నిజంగా SMA ఈ ప్రయాణానికి ఒక సహజమైన జోడింపు, ఇది విశ్వాసం, సౌకర్యం, వ్యక్తిత్వంలో పాతుకు పోయిన దృక్పథాన్ని తీసుకువస్తుంది.హైదరాబాద్‌లోని ఫ్లాగ్‌షిప్ పాంటలూన్స్ స్టోర్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సమంత ప్రత్యేక సులభ శైలిని, అధిక-నాణ్యత, రోజువారీ కార్యాచరణతో మిళితం చేసే బ్రాండ్‌ను మొదటిసారిగా చూడటానికి అభిమా నులు, ఫ్యాషన్ ఔత్సాహికులు ఈ కార్యక్రమానికి భారీగా హాజరయ్యారు. హై-ఎనర్జీ రిటైల్ సెట్టింగ్‌లో అతి థులు ట్రూలీ SMAని దగ్గరగా అనుభూతి చెందడంతో, వ్యక్తిగత శైలి, స్వీయ-వ్యక్తీకరణ, సులభమైన డ్రెస్సింగ్ గురించిన సంభాషణలతో పాంటలూన్స్ స్టోర్ ప్రాణం పోసుకుంది.ఈ ఆవిష్కరణ గురించి పాంటలూన్స్ మరియు OWND! చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంగీత తన్వాని మాట్లాడు తూ, "పాంటలూన్స్‌లో, మా కస్టమర్లతో మమేకమయ్యే ఫ్యాషన్‌ను తీసుకురావడంపై మా దృష్టి ఉంది. నిజంగా SMA ఒక సులభ శైలికి ఆధునిక సున్నితత్వాన్ని కలిగి ఉంది. ఇది మా దార్శనికతకు అందంగా సరిపోతుంది. ఎంపిక చేసిన స్టోర్‌లలో బ్రాండ్‌ను పరిచయం చేయడానికి, హైదరాబాద్‌లో ప్రత్యేక ఆవిష్కరణ తో ఈ మైలురాయిని వేడుక చేసుకోవడానికి మేం సంతోషిస్తున్నాం. ఇది సమంతతో మా కొనసాగుతున్న అనుబంధంలో ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని కూడా సూచిస్తుంది'' అని అన్నారు. సమంతా రూత్ ప్రభు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నిజంగా SMA నాకు చాలా ముఖ్యమైనది. నేను ప్రామాణికమైన, సాధికారత కలిగించే దుస్తులను సృష్టించాలనుకున్నాను – అవి రోజువారీ జీవితంలో మీతో కదిలే భాగాలు. పాంటలూన్స్‌లో ట్రూలీ SMAని ప్రారంభించడం చాలా బాగుంది ఎందుకంటే ఇది బ్రాండ్‌తో నా అనుబంధాన్ని ముందుకు తీసుకెళుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు ట్రూలీ SMA కలెక్షన్‌ను అందించడానికి ఇది మాకు వీలు కల్పిస్తుంది. హైదరాబాద్ ఈ ప్రయాణంలో ప్రారంభ వరుసలో ఉండటం నిజంగా ప్రత్యేకమైనదిగా అనిపిస్తుంది'' అని అన్నారు. సమంతా వ్యక్తిగత ప్రామాణికత, బుద్ధిపూర్వక జీవన తాత్వికత నుండి పుట్టిన ట్రూలీ SMA సరళంగా, సులభంగా, బహుముఖంగా ఉండేలా రూపొందించబడింది. తొలి కలెక్షన్‌లో బహుముఖ కో-ఆర్డ్స్, టాప్స్, డ్రెస్సులు, సెపరేట్‌లతో సహా రోజువారీ వార్డ్‌రోబ్ అవసరాల శ్రేణి ఉంది. ఇవి సౌకర్యం, రిపిటీషన్, సులభ శైలి కోసం రూపొందించబడ్డాయి – నిజ జీవితంలో సజావుగా కదిలే భాగాలు.పాంటలూన్స్‌లో ప్రారంభించడం ద్వారా, ట్రూలీ SMA ఇప్పుడు ప్రధాన భారతీయ మెట్రోలలో తక్షణ ఉనికిని పొందింది.

# క్రీడలు

## అలాంటివి జట్టు బలోపేతంకి కృషి చేసాయి



టీ20 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, మూడోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. భారత జట్టు ఈ విజయంతో మూడు టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన తొలి జట్టుగా చారిత్రక రికార్డును నెలకొల్పింది. ప్రపంచకప్ గెలిచిన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, జట్టు పుంజుకున్న తీరు వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి తర్వాత జట్టును తిరిగి గాడిలో పెట్టేందుకు తెర వెనుక జరిగిన ప్రయత్నాలను వివరించాడు. ''ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ ప్రాక్టీస్ సెషన్లలో అత్యుత్తమ ఫీల్డర్‌కు రూ.10,000 నగదు బహుమతిని ప్రవేశపెట్టారు. ఇది ఆటగాళ్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అలాగే, సౌతాఫ్రికాతో ఓటమి తర్వాత మా వీడియో అనలిస్ట్ గత రెండేళ్ల ప్రదర్శనతో పది నిమిషాల వీడియోను చూపించారు. బ్యాటర్ల కోసం బాహుబలి పాటతో, బౌలర్ల కోసం 'ఓ షేరా తీర్ తే తాజ్' పాటతో ఆ వీడియోలను రూపొందించారు.

# హైజంప్‌లో క్లీన్‌స్వీప్

## 16 స్వర్ణ పతకాలతో టాప్‌లో భారత్



ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిలో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. తొలిరోజు భారత్‌కు రెండు స్వర్ణపతకాలతో సహా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఫైనల్‌కు చేరి పతకాలు ఖాయం చేశారు. తొలిరోజు పోటీల్లో భాగంగా గురువారం జరిగిన హైజంప్‌లో భారత పారా అథ్లెట్లు పతకాలన్నీ సాధించి క్లీన్‌స్వీప్ చేశారు. పురుషుల హైజంప్ టి-42లో సైలేష్ (1.84.) స్వర్ణ పతకం కైవసం చేసుకోగా.. రామ్‌సింగ్ భారు(1.65.), లోకేశ్ మాత్రా (1.60.) రజత కాంస్య పతకాలను సాధించారు. హైజంప్ టి-44 విభాగంలో ప్రవీణ్ కుమార్ స్వర్ణ పతకంతో సత్తా చాటాడు. 1.96. జంప్ చేసి అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా.. ఉన్ని రేణు (1.86.), బంటి (1.83.) రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఇక మహిళల 100. టి-35/టి-37 విభాగంలో ప్రీతిపాల్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆమె 14.46సెకన్లలో గమ్యానికి చేరి ప్రథమస్థానంలో నిలువగా.. రష్యాకు చెందిన మార్గరిటా 16.25 సెకన్లు రెండో స్థానంతో రజత పతకం, కరినా మఛుల్కాయా 17.38సెకన్లలో గమ్యానికి చేరి మూడో స్థానంతో కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల డిస్కస్ త్రో లోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విభాగంలో మూడు పతకాలూ భారత అథ్లెట్లకే దక్కాయి. ఎఫ్-11/ఎఫ్-12 విభాగంలో మోను 34.30. త్రో చేసి ప్రథమ స్థానంలో నిలువగా.. ప్రవీణ్ శర్మ(32.90.), సంజరు రెడ్డి నీలమ్ (30.15.) రెండు, మూడు స్థానాలతో పతకాలను సాధించారు. ఇక పురుషుల డిస్కస్ త్రో ఎఫ్-37లో రిషి రాజ్, మహిళల 1500. టి-11/టి-12లో సౌమ్య 5నిమిషాల 18:94సెకన్లు గమ్యానికి చేరి భారత్‌కు స్వర్ణ పతకాలను అందించారు. ఇక పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-43, ఎఫ్-44, ఎఫ్-45 విభాగాల్లో పారిస్ పారా ఒలింపిక్స్ ఛాంపియన్ సుమిత్ అంటిల్ స్వర్ణ *తకంతో మెరిసాడు. గురువారం జరిగిన ఫైనల్లో సుమిత్ 69.25. విసిరి అగ్ర స్థానంలో నిలిచాడు. ఇక పుష్పేంద్ర సింగ్(56.91.), పూనమ్ రామ్(49.48.) రజత, కాంస్య పతకాలను సాధించారు. దీంతో ఈ విభాగంలోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. దీంతో రెండోరోజు పోటీలు ముగిసేసరికి భారత్ 16స్వర్ణాలతో పాటు 43పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# కిరాణా షాపు నడిపిస్తోన్న వరల్డ్ కప్ హీరో !



టీ20 ప్రపంచ కప్ 2026 టిల్ సాధించిన భారత జట్టులో వరుణ్ చక్రవర్తి ఉన్న సంగతి తెలిసిందే. మిస్టరీ స్పిన్నర్ గా భారత జట్టుకు సెలెక్ట్ అయిన వరుణ్ చక్రవర్తి, టీ20 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించాడు. ఇండియాకు వరల్డ్ కప్ తేవడంలో తన వంతు కృషి చేశాడు. ఇక టిల్ గెలిచిన తర్వాత తన సొంతూరు చెన్నైకి వెళ్ళిపోయాడు వరుణ్ చక్రవర్తి. ఈ సందర్భంగా ఓ కిరాణా కొట్టులో కూర్చొని అందరికీ షాక్ ఇచ్చాడు. బీదర్ లో పుట్టి పెరిగిన వరుణ్ చక్రవర్తి, చెన్నైలో సెటిల్ అయ్యాడు. వరుణ్ చక్రవర్తిది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. ఆర్కిటెక్ట్ చదివిన వరుణ్ చక్రవర్తి ఆ తర్వాత క్రికెట్ వైపు అడుగులు వేశాడు. ఈ తరుణంలోనే ఐపిఎల్ టోర్నమెంట్ లో రాణించి.. భారత జట్టులోకి ప్రవేశించాడు. అందరూ స్పిన్నర్ల కంటే వరుణ్ చక్రవర్తి చాలా భిన్నం. అతని బౌలింగ్ అర్థం చేసుకోవాలంటే, సాధన చేయాల్సిందే. అందుకే భారత జట్టులో అతనికి సముచిత అవకాశం వస్తుంది. కుల్దీప్ యాదవ్ లాంటి ప్లేయర్స్ ను పక్కకు పెట్టి మరి, వరుణ్ చక్రవర్తికి అవకాశాలు ఇస్తున్నారు. అయితే మొన్న వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ప్రస్తుతం తన సొంతూరులోనే ఉంటున్నాడు వరుణ్. ఈ సందర్భంగా ఓ కిరాణా కొట్టులో దర్శనమిచ్చాడు. దీంతో వరల్డ్ కప్ హీరో కిరాణా కొట్టు నడిపిస్తున్నాడని సోషల్ డియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే వరుణ్ చక్రవర్తికి సంబంధించిన సన్నిహితులదే ఆ దుకాణం. చిన్నప్పటి నుంచి అక్కడే తిరిగేవాడు వరుణ్ చక్రవర్తి. అయితే సక్సెస్ అయి ఉన్నత స్థాయికి వెళ్లిన తర్వాత కూడా తన మూలాలను మర్చిపోకుండా సింప్లిసిటీని ప్రదర్శించాడు. ఎప్పటిలాగానే, ఆ కిరాణా షాప్ లో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నాడు.

## యువర్రానింగ్ లో మరో భారత క్రికెటర్

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ వచ్చే ఐపీఎల్ సీజన్‌లో అద్భుతంగా రాణించే దిశగా అడుగులు వేస్తున్నాడు. ఇందులో భాగంగానే గంటల తరబడి ప్రాక్టీస్ కూడా చేస్తున్నాడు. ముఖ్యంగా



యువరాజ్ సింగ్ ఆధ్వర్యంలో రిషబ్ మంత్ ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టాడు. ఇప్పటికే నాలుగు రోజుల పాటు ముంబైలో బ్యాటింగ్ సెషన్లు జరిగాయి. గతంలో అభిషేక్ శర్మ, భారత వన్డే కెప్టెన్ గిల్ లాంటి ప్లేయర్లకు యువరాజు శిక్షణ అందించిన సంగతి తెలిసిందే. యువరాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఈ ఇద్దరు ప్లేయర్లు, ఇప్పుడు భారత జట్టును ఏలుతున్నారు. అయితే ప్రస్తుతం రిషబ్ పంత్ దారుణమైన ఫామ్ లో ఉన్నాడు. ఇలాంటి నేపథ్యంలో యువరాజు సింగ్ ( జబీలతీజీతీ *తినిణష్ట) ఆధ్వర్యంలోర నింగ్ తీసుకుంటున్నాడు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి. అయితే ఇవి చూసిన క్రికెట్ అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. ఇకపై రిషబ్ పంత్ 2.0 వెర్షన్ చూడబోతున్నామని వెల్లడిస్తున్నారు. యువరాజ్ సింగ్ ఆధ్వర్యంలో రిషబ్ పంత్ కచ్చితంగా రాటు తేలుతాడని అంటున్నారు. ఈ శిక్షణ ప్రతిఫలం ఐపీఎల్ 2026లో స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు. మరి యువరాజు సింగ్ ఆధ్వర్యంలోర నింగ్ తీసుకుంటున్న రిషబ్ పంత్... మరో అభిషేక్ శర్మ లాగా ఆడతాడా? లేక ఎప్పటి లాగా విఫలమవుతాడా అనేది చూడాలి.

### 'సన్‌రైజర్స్' జట్టులోకి

## పాక్ స్పిన్నర్ అబ్రార్..

ఇంగ్లాండ్‌లో గురువారం జరిగిన 'ది హండ్రెడ్' లీగ్ వేలంలో పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన సన్‌రైజర్స్ లీడ్స్ కొనుగోలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ రూ.2.34 కోట్లకు జట్టులోకి తీసుకుంది. మరో ఫ్రాంచైజీ ట్రెంట్ రాకెట్స్‌తో పోటీపడి మరి అతన్ని దక్కించుకుంది. వేలంలో కావ్యా మారన్ కూడా పాల్గొంది. 2009 లో ఐపీఎల్ నుంచి పాక్ క్రికెటర్లను నిషేధం విధించినప్పటి నుంచి ఓ పాక్ క్రికెటర్‌తో భారత్‌కు చెందిన ఫ్రాంచైజీ ఒప్పందం చేసుకోవడం ఇదే తొలిసారి. అబ్రార్‌ను 'సన్‌రైజర్స్' కొనుగోలు చేయడంపై భారత అభిమానులు మండిపడుతున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత అబ్రార్ భారత్‌ను అవమానించాలే పోస్టు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. కావ్య మారన్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. వేలంలో 13 మంది



పాక్ ప్లేయర్లు పాల్గొన్నారు. మరో స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్‌ను బర్మింగ్‌హామ్ సొంతం చేసుకుంది. హారిస్ రవూఫ్, షాదాబ్ ఖాన్, సైమ్ అయూబ్‌లపై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు.

## ఒక ఇంటివాడు కాబోతున్న కుల్దీప్ యాదవ్



టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన చిన్ననాటి స్నేహితురాలు వంశికతో కలిసి ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రం ముస్సోరీ వేదికగా రేపు వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.ఈ హై-ప్రొఫైల్ వివాహం కోసం ముస్సోరీలోని చారిత్రక సావోయ్ హోటల్‌లో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. పెళ్లి కోసం హోటల్‌ను మొత్తం బుక్ చేశారు. ఈ హోటల్‌లోని 80 గదులతో పాటు సపంలోని ఇతర లగ్జరీ హోటళ్లలో కూడా గదులను రిజర్వ్ చేశారు. అతిథులు, కుటుంబ సభ్యులు, భద్రతా సిబ్బంది కోసం ఈ భారీ ఏర్పాట్లు చేసినట్లు హోటల్ యాజమాన్యం వెల్లడించింది. రెండు మూడు రోజుల పాటు ఈ హోటల్ ఇతరులకు అందుబాటులో ఉండదని స్పష్టం చేసింది. ఈ వేడుకకు టీమిండియా ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా సహా పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని తెలుస్తోంది.




## నెట్‌ఫ్లిక్స్ ఐలైన్‌ను లాంచ్ చేసిన సీఎం

హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్ కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు, హీరో నిర్మాత రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఇండియా హెడ్ మోనికా షెర్గిల్ పాల్గొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం ప్రారంభం కావడం హైదరాబాద్‌లో ఎంటర్‌టైమెంట్ రంగానికి ఒక గర్వకారణమైన ఘట్టంగా నిలిచింది. ఈ స్టూడియో ప్రారంభంతో హైదరాబాద్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మరింత బలపడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ ప్రారంభంతో ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్, టెక్నాలజీ, క్రియేటివ్ అవకాశాలు మరింత విస్తరించనున్నాయి.





# వృషకర్మ

## బిటిఎస్ స్టిల్స్ రిలీజ్

యువ సామ్రాట్ నాగ చైతన్య తన అప్ కమింగ్ నెవర్ బిఫోర్ మిథికల్ స్పెక్టకిల్ 'వృషకర్మ' కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ సాధించిన కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ విసిసి, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ వెంచర్‌ను సమర్పిస్తున్నారు. బివిఎస్ ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు.

ఇటీవల విడుదలైన 'వృషకర్మ' గ్లింప్స్ అన్ని ప్లాట్‌ఫామ్‌లు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. వెంటనే వైరల్ అయ్యి భారీ సంచలనాన్ని సృష్టిస్తోంది. ఇంటెన్స్ విజువల్స్, పవర్ ఫుల్ వరల్డ్ బిల్డింగ్ అందరినీ ఆశ్చర్యపరిచాయి, సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

మేకర్స్ ఈరోజు యువ సామ్రాట్ నాగ చైతన్యను ఫియర్సెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ప్రజెంట్ చేసే సరికొత్త బిటిఎస్ స్టిల్స్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోటోలు పాత్ర కోసం ఆయన చేసిన కఠినమైన ట్రాన్స్‌ఫర్మేషన్, అలాగే అర్జున్ పాత్రను సహజంగా తెరపై చూపించేందుకు పెట్టిన అంకితభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఒక బిటిఎస్ స్టిల్‌లో చైతన్య ఇంటెన్స్ గా వర్కౌట్ చేస్తూ కనిపిస్తున్నారు. ఆ ఫోటోలో ఆయన ప్రత్యేకంగా ఈ పాత్ర కోసం తీర్చిదిద్దుకున్న లీన్, చిసెల్డ్ ఫిజిక్ స్పష్టంగా కనిపిస్తోంది. వృషకర్మ ప్రపంచంలో పావర్ ఫుల్ అర్జున్ పాత్రను పోషించేందుకు ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం ఈ ట్రాన్స్ ఫర్మేషన్ ద్వారా వెల్లడవుతోంది.

మరో స్టిల్‌లో చైతన్య గాయాలతో, యుద్ధానికి సిద్ధమైన యోధుడిలా కనిపిస్తున్నారు. ఈ రఫ్ అండ్ రగ్డ్ లుక్ సినిమాలో ఉండబోయే హైఆక్టేన్ యాక్షన్‌తో పాటు ఎమోషన ని సూచిస్తోంది. ఇది చైతన్య కెరీర్‌లో ఇప్పటివరకు ఎన్నడూ కనిపించని ఇంటెన్స్ ఆన్‌స్క్రీన్ అవతార్‌లలో ఒకటిగా నిలవనుంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా మిస్టరీ, మైథాలజీ, యాక్షన్ అంశాలను కలిపి ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించబోతుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో వృషకర్మపై ఆసక్తి మరింత పెరిగింది. బిగ్ స్క్రీన్ పై నాగ చైతన్య పవర్ ఫుల్, విభిన్నమైన నటనను చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా జోరుగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల థియేట్రికల్ హక్కులు సుమారు ₹45 కోట్లకు అమ్ముడయ్యాయి. ఈ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది.





# బైకర్ కోసం శర్వా ట్రైనింగ్

చార్మింగ్ స్టార్ శర్వా మోస్ట్ ఎవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా బైకర్ ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో, ప్రతిష్టాత్మక బ్యానర్ యువి క్రియేషన్స్ నిర్మాణంలో భారతదేశపు మొట్టమొదటి కంప్లీట్ మోటోక్రాస్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ప్రతి కొత్త అప్‌డేట్ తో ఉత్సాహాన్ని పెంచుతూనే ఉంది. క్యారెక్టర్ గ్లింప్స్, సినిమాలోని మొదటి రెండు సింగిల్స్ కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. శర్వా బైకర్ కోసం టాప్ గేర్‌లోకి మారారు. ఆయన ట్రాన్స్ ఫర్మేషన్ వీడియో చూస్తే ఈ ప్రాజెక్ట్ కోసం ఎంత కష్టపడ్డారో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పుడాయన శరీరం మరింత లీన్‌గా, అథ్లెటిక్‌గా కనిపిస్తోంది. చక్కగా తీర్చిదిద్దిన మిడ్ సెక్షన్, కట్ షోల్డర్స్, డిఫైన్డ్ అప్పర్ బాడీ ఆయన నెలల తరబడి చేసిన కఠినమైన ట్రైనింగ్‌ను చూపిస్తున్నాయి. ఇది కేవలం లుక్ కోసం చేసిన మార్పు కాకుండా, పద్ధతిగా ప్లాన్ చేసిన ఫిట్ నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్. మోటోక్రాస్ రేసింగ్ ప్రపంచాన్ని నిజంగా చూపించేందుకు శర్వా ప్రత్యేకమైన ట్రైనింగ్‌ను తీసుకున్నారు. ఆయన వర్కౌట్ స్‌లో స్ట్రెంగ్త్ సర్క్యూట్స్, కోర్ స్టెబిలైజేషన్ ఎక్సర్‌సైజులు, ఎక్స్‌ప్లోసివ్ పవర్ డ్రిల్స్ ఉన్నాయి. భారీ టార్క్ ఉన్న మోటార్‌సైకిళ్లను అత్యంత వేగంతో నియంత్రించాల్సిన మోటోక్రాస్ రేసింగ్ కి తగినట్లు ఈ ట్రైనింగ్ రూపొందించబడింది.



# ఆయా షేర్ కోసం 2.5 ఎకరాల భారీ సెట్







'ది ప్యారడైజ్' చిత్రంలోని "ఆయా షేర్" పాట ఈ ఏడాది బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. పలు భాషల్లో మిలియన్ల వ్యూస్ సాధించడంతో పాటు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో వైరల్ గా రీక్రియేట్ అవుతోంది. ఈ పాటలో చూపించిన ప్రపంచాన్ని తీర్చిదిద్దేందుకు మేకర్స్ ఒక భారీ స్లమ్ సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఇందులో హీరోను స్లమ్‌ల సామ్రాట్‌లా చూపించేలా ప్రత్యేకంగా సెట్స్ రూపొందించారు.

టీజర్ విడుదలైనప్పటి నుంచి ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ప్రేక్షకుల నుంచి వచ్చిన అద్భుతమైన స్పందనతో పాటు సోషల్ మీడియాలో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. ది ప్యారడైజ్ ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటిగా నిలిచింది


ఇటీవల విడుదలైన "ఆయా షేర్" పాట రా ఎనర్జీ, స్ట్రైకింగ్ విజువల్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ పాటకు వచ్చిన గ్రాండ్ లుక్ వెనుక ప్రధాన కారణం ఆర్ట్ డిపార్ట్‌మెంట్ రూపొందించిన అద్భుతమైన సెట్స్. గ్రాండియర్‌తో పాటు సహజత్వాన్ని కలిపి ఈ సెట్స్ రూపొందించారు.

అత్యంత ఆకట్టుకునే సెట
ప్‌లలో ఒకటి
హీరో హౌస్
(కమాన్ సెట్). హీరో పవర్‌ఫుల్ డిప్ మోమెంట్ కోసం ప్రత్యేకంగా ఈ భారీ నిర్మాణాన్ని రూపొందించారు. ఈ నిర్మాణం వెడల్పు 60 అడుగులు, ఎత్తు 45 అడుగులు, లోతు 25 అడుగులతో నిర్మించబడింది. మొదట ఈ సెట్‌ను 30 అడుగుల వెడల్పుతో నిర్మించగా, తర్వాత ఇరువైపులా 15 అడుగుల చొప్పున విస్తరించి మొత్తం వెడల్పును 60 అడుగులకు పెంచారు. దాదాపు 25 మంది కార్మికులు సుమారు 20 రోజుల పాటు శ్రమించి ఈ భారీ నిర్మాణాన్ని పూర్తి చేశారు. సెట్ చుట్టుపక్కల వాతావరణంలో సహజంగా కలిసిపోయేలా ప్రత్యేక ఏజింగ్ టెక్నిక్స్ ఉపయోగించి దాన్ని మరింత సహజంగా కనిపించేలా తీర్చిదిద్దారు.

వాటర్ బాడీ విలేజ్ సెట్ మరో హైలెట్. ఇది 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడింది. ఇందులో డమ్మీ నిర్మాణాలు కాకుండా పూర్తిగా నిర్మించిన 60 ఇళ్లు ఉన్నాయి. దా దా పు 50 మంది కార్మికులు 30 రోజుల పాటు శ్రమించి ఈ గ్రామాన్ని నిర్మించారు. ఒకేసారి సుమారు 500 మంది ఉండేలా ఈ గ్రామాన్ని డిజైన్ చేశారు. వాటర్ బాడీ కోసం 100 ట్యాంకర్ల నీటిని తీసుకువచ్చి ఏడు రోజుల పాటు నింపారు. అదనంగా నీటిని నిల్వ ఉంచేందుకు 20 అడుగులు × 20 అడుగుల పరిమాణంతో, 20 అడుగుల లోతు ఉన్న ఒక చెరువును కూడా నిర్మించారు.

నిర్మాణంలో భాగంగా మరో భారీ డంప్ యార్డ్ సెట్ కూడా నిర్మించారు. ఇది 120 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పు, 30 అడుగుల ఎత్తుతో రూపొందించబడింది. దాదాపు 25 మంది సభ్యులతో కూడిన బృందం 30 రోజుల పాటు శ్రమించి ఈ సెట్‌ను నిర్మించింది. నిజమైన డంప్ యార్డ్ వాతావరణాన్ని ప్రతిబింబించేలా సహజమైన, నివసిస్తున్నట్లు అనిపించే లుక్ వచ్చేలా దీనిని డిజైన్ చేశారు. ఈ సెట్స్ ను మరింత ప్రత్యేకంగా నిలిపింది ఏమిటంటే, ప్రకృతిని ఎక్కడా దెబ్బతీయకుండా నిర్మించారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ చాలా జాగ్రత్తగా ఈ నిర్మాణాలను సహజ భూభాగంలో కలిసిపోయేలా తీర్చిదిద్దింది. రియలిజం, సహజత్వం పెరగడానికి సహజ టెక్స్చర్లు, ఏజింగ్ టెక్నిక్స్ విస్తృతంగా ఉపయోగించారు. ప్రతి సెటప్‌ను అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసి రూపొందించారు. అవసరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే ఈ నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ అద్భుత నిర్మాణలతో ప్రేక్షకులకు "ఆయా షేర్" పాటలో చూసిన విజువల్ వరల్డ్ మెస్మరైజ్ చేసింది . "ది ప్యారడైజ్" వరల్డ్ బిగ్ స్క్రీన్ పై ఎంత గొప్ప అనుభూతిని అందించబోతోందో 'ఆయా షేర్' సాంగ్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది.





## మా రాముడు అందరివాడు నుంచి ఇడిసెల్లిపోయావా..




ఈ చిత్రాన్ని అనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మిస్తున్నారు. యద్దనపూడి మైకేల్ దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత అనుముల లక్ష్మణరావు ఈ చిత్రంలో విలన్ గా నటిస్తున్నారు. శ్రీరామ్ సరసన స్వాతి హీరోయిన్ గా కనిపించనుంది. సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్, ఆనంద్ భారతి, జబర్దస్ అప్పారావు, చిట్టి బాబు, గడ్డం నవీన్, కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలో "మా రాముడు అందరివాడు" సినిమా పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి చేతుల మీదుగా ఈ సినిమాలోని 'ఇడిసెల్లిపోయావా..' సాంగ్ లాంఛ్ చేశారు. ఈ పాటకు డైరెక్టర్ యద్ధనపూడి మైఖేల్ సాహిత్యాన్ని అందించి, నల్లగొండ గద్దర్ గా ప్రసిద్ధమైన నర్సారెడ్డి గారితో కలిసి పాడారు. 'ఇడిసెల్లిపోయావా..' సాంగ్ లాంఛ్ కార్యక్రమంలో హీరో శ్రీరామ్, నిర్మాత, నటుడు అనుముల లక్ష్మణరావు, డైరెక్టర్, సాంగ్ రైటర్ యద్ధనపూడి మైఖేల్, సింగర్ నల్లగొండ గద్దర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"మా రాముడు అందరివాడు" సినిమాలో తండ్రిని కోల్పోయిన కొడుకు అలాగే గొప్ప వ్యక్తిని కోల్పోయామని ఊరి ప్రజలు కలిసి విషాధంతో పాడుకునే ఒక అద్భుతమైన పాట 'ఇడిసెల్లిపోయావా..'. ఈ పాట చాలా బాగుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ప్రశంసించారు. 'ఇడిసెల్లిపోయావా..' పాటను, పాట పోస్టర్స్ ను ఆయన లాంఛ్ చేసి, సాంగ్ విన్నారు. "మా రాముడు అందరివాడు" మూవీ మంచి విజయం సాధిస్తుందని ఆయన తన శుభాకాంక్షలు తెలిపారు.

## దిష్టిబొమ్మ ట్రైలర్ విడుదల !

కె.ఎస్.సినిమాస్ బ్యానర్ పై పూండ్ల ఉమాపతి సమర్పణలో శ్రీ అలిమేలుమంగమ్మ వారి ప్రొడక్షన్స్ లో ఆర్.గోపు నిర్మాణంలో రాబోతున్న చిత్రం దిష్టి బొమ్మ. ఆర్. గోపు బాలాజీ దర్శకత్వంలో, పుండాల ఉమాపతి, ఆర్. గోపు నిర్మాతలుగా ఉమేష్ రాయల్, గాయత్రి , మౌనిక, మురళి, అమిదాబ్, ముఖ్య పాత్రలుగా ఈ సినిమా రొపొందించబడింది.

ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు వి.ఎన్ ఆదిత్య విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ''త్వరలో విడుదల కాబోతున్న దిష్టి బొమ్మ సినిమా సక్సెస్ అవ్వాలని, అందరికి మంచి పేరు రావాలని " తెలిపారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.